# వ.ని.త



కొత్తపల్లి బంగార రాజు

నటాలి
ప్రచురణలు



'నాటక అభిజ్ఞ', 'నాటక కళారత్న', 'నాటక విద్యాసాగరుడు' 'నాటకరంగ కంప్యూటర్' 'ప్రయోగాత్మక నాటక చక్రవర్తి'

'కళా సేవామణి', 'ప్రపూర్ణ కళానిధి', 'లలితకళా వాచస్పతి'

# Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.), Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE. Ct. Introduction to Acting (U.S.A.)**

<u>బిరుదు ప్రదాతలు</u>-

శ్రీకళా కౌముది(గాజువాక), క్రియేటివ్ కామెడీ క్లబ్(విశాఖ), సంగీత మాధురి(గాజువాక), అభిమాన సంఘాలు-నటాలి (బి.హెచ్.పి.వి.),శ్రీనవ్యకళా సమితి (హరిపాలెం,అనకాపల్లి.), అక్షర ఆర్ట్స్(ఏలూరు),శ్రీపైడిమాంబ విజయకళానికేతన్(విజయనగరం),కళారంజని ఆర్ట్స్& శ్రీ ఋషి సేవా సంస్థ (పెదగంట్యాడ)...

<u>పురస్కారములు</u>-

విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖఫైన్ ఆర్ట్స్&కల్చరల్ అకాడమీ, TRR ఛారిటబుల్ట్రస్ట్, కూరెళ్ల గ్రూప్ట్రస్ట్స్, శ్రీప్రభాసాంబ సాహితీపీఠం, A.P. Govt. (10 వేలు నగదు), కళావేదిక, గరిమ సాంస్కృతిక వేదిక(విశాఖ), రుద్రరాజు ఫౌండేషన్(గణపవరం), వేదుల హరి(బొబ్బిలి), ఆంధ్ర సారస్వత సమితి(మచిలీపట్నం)...

<u>సత్కారములు</u>-

<u>విశాఖ</u>: కొ.న.నా.కల్చరల్ అకాడమీ; పి.ఎ.సి.టి.;ఏ.యూ.థియేటర్ ఆర్ట్స్;విశాఖ సాహితి, AVK జూ॥కాలేజి&రంగస్థల కళాకారుల సమాఖ్య(గాజువాక);CWC స్టీల్ప్లాంట్(ఉక్కునగరం).

<u>పెదగంట్యాడ</u>: సాహిత్య సుధ ; A.P.Z.G.S.

<u>పాలకోడేరు</u>: Z.P.H. స్కూలు; జూ॥ కాలేజి; శ్రీగోస్తనీనది తీర్థోత్సవ కమిటి;

<u>భీమవరం</u>: DNR కాలేజి; గురజాడ కళానికేతన్.

ఎ.పి.ప్రేక్షకసటీ,నటనమాఖ్య&క్షత్రియసేవాసంఘం(విజయవాడ),సాహితీమిత్రులు(బందరు), ప్రగతికళామండలి(సత్తెనపల్లి),తెలుగుసాహితీసమాఖ్య(తాడేపల్లిగూడెం),పల్లవిఆర్ట్స్(ప్రొద్దుటూరు), జాహ్నవి(అనవర్తి),అ.వో.పా.(ఖమ్మం),రమ్యసాహితీసమితి(పెనుగొండ),శ్రీకళాసమితి(బొబ్బిలి), శ్రీకృష్ణదేవరాయలు సాహిత్య, సాంస్కృతిక సేవాసమితి(ఒంగోలు),పొన్నూరు నాటకకళాపరిషత్, గుంటూరుజిల్లా రచయితల సంఘం(చిలకలూరిపేట), అరవింద హైస్కూల్(కుంచనపల్లి), చైతన్య భారతి(గజపతినగరం),ఇండియన్ హైకూక్లబ్(అనకాపల్లి),అభినయ థియేటర్ట్రస్ట్ (హైదరాబాదు).

<u>కవిసత్కారాలు</u>- కృష్ణాజిల్లా రచయితలసంఘం(విజయవాడ);అమర్ఆర్ట్ ఎకాడమీ(భీమవరం), విశాఖ సాహితి; సృజన..విశాఖ .....



నాటిక

# వ.ని.త.

(స్త్రీ పాత్ర లేని నాటిక)
(ప్రయోగాత్మక నాటిక)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )



57

## నటాలి

**(Experimental Theatre Centre)**

---------------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

39 టీ.వీ. & స్క్రీన్ యాక్టింగ్ (T.V. & SCREEN ACTING)

69 ఫిల్మ్ యాక్టింగ్ (FILM ACTING)

*40* నటనా శిల్పం (TheTechnique of Acting)

* నటనకు నాంది (శ్వాస సాధన, స్వర సాధన, శారీరక సాధన, పాత్ర సృష్టి ... )

* *నట శిక్షణాలయం* (ఆంగిక,సాత్విక,వాచిక,ఆహార్యాభినయాలు,దుస్తులు,సెట్టింగ్,లైటింగ్)

* నటనలో ఉత్తమ శిక్షణ (కాబోయే నటీనటుల కోసం...)

* ఆధునిక తెలుగు నాటక రంగం- ప్రయోగాలు

(ప్రయోగాత్మక నాటకరంగం,మూకాభినయ నాటకరంగం,ముఖవాడ నాటకరంగం,వీధి నాటకరంగం)

23 *పాత్ర ధారణ* * *బెస్ట్ సెట్* (డ్రామా, టీ.వీ., సినిమా)

* *సంభాషణలు* * *నట శిక్షణ - సద్యోనటన*

21 *బాల నట శిక్షణ* 22 *రంగ శిల్పము*

24 *మన నాటక రంగం* (ఆదర్శమూర్తులు) (ప్రసంగములు)

26,27,28 '*మానవుడే నా సందేశం*'ఆకాశవాణి ప్రసంగాలు(సంగ్రహజీవితచరిత్రలు)-3భాగాలు

29 నటుడు ("*నటుడి కదలికలు*") (*ఉత్తమ నటుడు కావాలంటే...*)

30 నటన ("*నటుడి చర్యలు*") (*ఉత్తమ నటన కోసం...*)

31 దర్శకుడు ("*నటుడు-పాత్ర*") (*ఉత్తమ దర్శకుడు కావాలంటే...*)

32 దర్శకత్వం ("*నటుడు-స్వరము*") (*ఉత్తమ దర్శకత్వం కోసం...*)

33 నాటక ప్రతి (*నాటకం-పాత్రలు*) (*ఉత్తమ నాటక రచన కోసం...*)

25 *నాటక రచయిత* (నాటక రచయిత కావటం ఎలా?)

* *ఆదర్శమూర్తులు* -1 & -2 కవిశేఖరులు (20-నాటక కర్తల సంగ్రహ జీవిత చరిత్రలు)

*ఆదర్శమూర్తులు* -3 రంగరత్నాలు & -4 నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు)

*48* పాశ్చాత్యనాటక కర్తలు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

67 పాశ్చాత్యనాటక ప్రముఖులు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

54 నాటక శైలి (రియలిజం,నేచురలిజం,సింబాలిజం,సర్రిలిజం,ఎక్స్ప్రెషనిజం,అబ్సర్డిజం..)

* *రంగస్థల రహస్యాలు* (Special Visual and Sound Effects)

55 దీపన శిల్పం (*ఉత్తమ దీపనం కోసం...*) (TECHNIQUE OF LIGHTING)

70 దుస్తుల పరికల్పన (COSTUME DESIGN) 71. మేకప్ (MAKEUP)

61 వ్యక్తిగత నటశిక్షణ; 66. సంస్కృత నాటక కర్తలు; 101) సంగీత స్వర కర్తలు

65 నాటకం-దృశ్యం (నిర్మాణము) 68. నాటకం-నటన (జీవితరంగం-నాటకరంగ)

62 రంగ సామగ్రి 63. రంగస్థల కళ

73 దర్శకుడు - చిత్రీకరణ ('ఉత్తమ దర్శకత్వం' కోసం...) (PICTURIZATION)

74 దర్శకుడు-పాత్రచిత్రణ (DIRECTOR-CHARACTERIZATION)

75) 4 అభినయములు & 100) 9 రసములు (నాట్యశాస్త్రం)

99) స్క్రీన్ ప్లే-రూప నిర్మాణము (SCREENPLAY-ANATOMY)

00) ప్రొడక్షన్‌లో దర్శకుడు & 00) కథా వికాసం (STORY DEVELOPMENT)

00) పాత్ర వికాసం (CHARACTER DEVELOPMENT) 00) ఉత్తమ విద్యార్థి

* నట పదకోశము (ఇంగ్లీషు-తెలుగు) (English-Telugu DICTIONARY)

--------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు ------------

* ఆధునిక తెలుగు నాటకరంగం వ్యాసాలు : 34 _నాటకం అల్పాయుష్మాన్ భవః !_

& 35 _నాటకాంతంహి సాహిత్యం !_ & 36 _కావ్యేషు నాటకం రమ్యం !_

& 72 _సర్వ జన రంజకం నాటకం!_ & * _తెలుగు నాటక రంగం_ (వ్యాసాలు)

* 38 నాటకం వేయనివ్వండి.. ప్లీజ్! (వ్యాసాలు) & 37 నటిద్దాం...రండి ! (వ్యాసాలు)

* _నా నా టి నా టి క కథలు_ (నా కథలు నాటి కథలు నాటిక కథలు)

(10-కథలు& 20-పాటలతో _చంద్రిక_ (జానపద నృత్య గేయనాటకం)&2-మూకాభినయ నాటికలు

_కోతివిద్యలు కూటికొరకే_ (జంతు సంరక్షణ); _మనసారా...మాను సారా..._ (మద్యపాన నిషేధం)

* _ఏకోనారాయణ_ (ఏక పాత్ర నాటిక) & _మనిషి లో మనిషి_ (ఒకటిన్నర నిమిషాల నాటిక)

-_ఎంకి_ (జానపద నృత్య గేయ నాటకం) & _మనిషి మనిషే_ (మూకాభినయ నాటిక)

* _కనరు వినరు మూర్ఖులు_ (ఆరోగ్యకరమైన ప్రయోగాత్మక నాటిక)

* _నీ కన్నా పశువు నయం_ (పిల్లలు-పశువుల్లా, ఆడి- పాడి-చెప్పే నీతి కథ)

* _కనబడుటలేదు_ (అక్షరజ్యోతి- బాల కార్మికుల నాటిక)

* _క్యూ (1,2,3,4,5)_ (ఆధునిక వీధి నాటకం-వినియోగదారుల ఉద్యమనాటిక)

* _ఆలు_ & _కన్నె కన్న కలలు_ (మగ పాత్రలేని నాటిలు)

* _రక్తం రంగు దారం_ (THREAD OF SCARLET) అపరాద పరిశోధన,అనువాదనాటిక

42 _గ్రహణం విడిచిన పూర్ణిమ_ (స్త్రీ వాద నాటిక - మధ్యపాన నిరసన నాటిక)

41 _ఆ...క...లి..._ (CRY OF THE POOR) -ఆ...క...లి...చావాలి. మనుషులు కాదు.

46 _దేహాంతరప్రాప్తి_ (పునర్జన్మ లేక ముక్తి) (నవలా నాటకం) తెలుగులో తొలి ప్రయోగం!

56) _చిన్నమ్మాయి పెళ్లితాంబూలం_ (స్త్రీ పాత్రలేని నాటిక)

57) _వ.ని.త._ (స్త్రీ పాత్రలేని నాటిక) (ప్రయోగాత్మక నాటిక)

58) _తీరని బంధం_ (స్త్రీ పాత్ర లేని నాటిక)

59) _ఎంకి_ (జానపద నృత్య గేయ నాటకం) శ్రీనండూరివారి ఎంకిపాటలు ఆధారం

60) _గబ్బిలము_ (చారిత్రక పద్యనాటకం) శ్రీగుఱ్ఱం జాషువా ఖండకావ్యం ఆధారం

64) నత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక)

యం.ధర్మరాజు(ప్రయోగాత్మక ఏకపాత్రాభినయం),యూనియన్ లీడర్ (ఏకపాత్ర ప్రాసంగిక నాటిక)

76) బలవంతురాలుఏకపాత్ర సంభాషణం), మూడు ముగింపులు !?

కలికి కామాక్షి (గేయనాటిక), విముక్తి (కిడ్నాప్ కథ), ఓ శ్రామిక గీతం (నృత్యం)

* _రంగాలంకరణ_ (తెలుగు విశ్వవిద్యాలయం -ప్రసంగము)

50) ప్రయోగాత్మక నాటకరంగం (అమెరికా 3 వ తెలుగు మహాసభలు -ప్రసంగము)

51) నాటకం-తెలుగు భాష,సాహిత్యం,పత్రికా రచన(యు.జి.సి. జాతీయ సదస్సు-ప్రసంగం)

52) ఆధునిక తెలుగు నాటక రంగం-దృశ్యపరికల్పన (ఎ.యూ. సెమినార్-ప్రసంగం)

53) జానపద కళలు (చిత్రలేఖనం) (రాష్ట్ర స్థాయి సదస్సు-ప్రసంగం)

* _రారాజు_ (స్వీయ చరిత్ర) & 47 _ప్రయోగాత్మకనాటక చక్రవర్తి_ (జీవిత రేఖాచిత్రణ)

* _నటాలి చరిత్ర'_ & * _శ్రీ కళా కౌముది చరిత్ర_

* _రారాజు కవితలు_ (గురజాడ, గిడుగు, గరికపాటి, పాతూరి, ఉగాది కవితలు, సాయి పాటలు)

* ఏక పాత్ర (అభినయము, రచన, దర్శకత్వము) & * లఘునాటికలు (SKITS)



కథా రచయిత, ప్రయోగాత్మక నాటక రచయిత, కవి, వక్త, ప్రయోక్త, కార్యకర్త, నాటక ప్రవక్త, రేడియో వక్త, విద్యావేత్త, బహుభాషా వేత్త, యోగాభ్యాసకుడు, ఉపాధ్యాయుడు, రైతు, ఫోటో గ్రాఫర్, ఈతగాడు, నాటక - చిత్రకళా న్యాయనిర్ణేత, చదరంగం ఆటగాడు, ప్రచారకుడు, ప్రయాణీకుడు,రూపశిల్పి, రంగశిల్పి, విమర్శకుడు, నటుడు, దర్శకుడు, చిత్రకారుడు, అనువాదకుడు, ఇంజినీర్, శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త, సహస్రాధిక ప్రసంగ కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి.

---

***రచయిత*** - **Er. కొత్తపల్లి బంగార రాజు.** ***కలం పేరు*** - **రారాజు.**

***జన్మదినం*** - 1 , ఫిబ్రవరి, 1947 - 'ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం'

***వక్త*** - ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ (అమెరికా) సభల్లో (**1 3 0 0**) ప్రసంగించిన **'సహస్రాధిక ప్రసంగ కర్త'.**

- **ఆకాశవాణి** విశాఖ కేంద్రంలో **(105+3)** ప్రసంగించిన **'శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త'.**

***నటన*** - సౌజన్యారావు(కన్యాశుల్కం),రాజాఈడిపస్(రాజాఈడిపస్),లార్డ్ మెకార్దీ(జాతీయజ్యోతి),శంకరం(ఫణి)

***దర్శకత్వం*** - శిరీషిక(డా.అబ్బూరి),విదూషకుని ఆత్మహత్య(శ్రీశ్రీ), యుగసంధ్య(డా.అత్తిలి),ఎంకి(నండూరి)

***రంగశిల్పి*** - శిరీషిక(డా.అబ్బూరి),లయ(డా.అబ్బూరి),రాజాఈడిపస్(ఎల్.సుబ్బారావు),సినీవాలి(సి.ఆత్రేయ)

***రూపశిల్పి*** - క్యూ(1,2,3,4,5),కోతివిద్యలు కూటికొరకే,మనసారా...మాను సారా...,కనబడుటలేదు(రారాజు)

***రచనలు*** - నీ కన్నా పశువు నయం, కనరు వినరు మూర్ఖులు, ఏకోనారాయణ, దేహాంతరప్రాప్తి, **ఆలు**, క్యూ

***రంగస్థల గ్రంథాలు*** - బాల నటశిక్షణ, సద్యోనటన, సంభాషణలు, రంగస్థల రహస్యాలు, రంగ శిల్పము, పాత్రధారణ, నటన, దర్శకత్వం, నాటకప్రతి, బెస్ట్ సెట్, దీపనశిల్పం, దుస్తులు, నటశిక్షణాలయం, టీ.వీ.&స్క్రీన్ యాక్టింగ్, నటనలో ఉత్తమశిక్షణ, నటనకు నాంది, నటనాశిల్పం, నాటక శైలి, మేకప్, ఆధునిక నాటక రంగం-ప్రయోగాలు, పాశ్చాత్యనాటక కర్తలు, నాటక రచయిత, నటుడు, దర్శకుడు, ఆదర్శమూర్తులు, కవిశేఖరులు, రంగరత్నాలు, నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు) .......

***వక్త :*** మన నాటక రంగం (ప్రసంగములు); 'మానవుడే నా సందేశం' (ఆకాశవాణిలో 105 ప్రసంగాలు)

***వ్యాస కర్త*** : నాటకం అల్పాయుష్మాన్ భవః !, నాటకాంతంహి సాహిత్యం !, కావ్యేషు నాటకం రమ్యం!, సర్వ జన రంజకం నాట్యం!, తెలుగు నాటక రంగం మొ॥ వ్యాస సంకలనాలు.

***కవి*** : 'రారాజు కవితలు' (కవితా సంకలనం)

***కథకుడు*** : 'నా నాటి నాటిక కథలు' (కథా సంకలనం)

***టీ.వీ.నటులు*** : '**వేట**' (సి.ఐ.పాత్ర, టెలీ ఫిల్మ్-2005); 'స్ట్రగ్లర్స్' (ఫాదర్ పాత్ర, టెలీ ఫిల్మ్-2010)

***ఇంటర్వ్యూలు*** : ఆకాశవాణి విశాఖ; దయాల్ సిటీ కేబుల్; ఆర్ టీ.వీ.; 41 పత్రికా ఇంటర్వ్యూలు.

***ఉపాధ్యాయుడు*** : **నట శిక్షణాతరగతులు** & ఎ.యూ. థియేటర్ ఆర్ట్స్ (ఎక్స్టర్నల్-ఫేకల్టీ & ఎగ్జామినర్)

***పదవులు*** - కన్వీనర్ 'నటాలి' & వ్యవస్థాపకులు 'శ్రీకళా కౌముది' **(Cell** 93472 68860)

***నివాసస్థలం*** - **MIG-IIA** 287 వినాయకనగర్, పెదగంట్యాడ, విశాఖ-44 **(Ph.** 0891-2516758)

***స్వగ్రామం*** - పాలకోడేరు, భీమవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా. **(Ph.** 08816-248 363)

నాటిక

# వ.ని.త.

(స్త్రీ పాత్ర లేని నాటిక)
(ప్రయోగాత్మక నాటిక)

**Er.** కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

ప్రతుల కాలం - 0 / 201
పుస్తక రూపం - ది. 31-12-2011
- మా మనుమడు నితిన్ కుమార్ రాజు 9 వ జన్మదినోత్సవం

ప్రతులు - కోరిక మీద కావలసి నన్ని-

వెల - **30** రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.
( ఈ నాటిక ప్రదర్శించేవారు విధిగా తెలియపర్చాలి. ఇది వారి బాధ్యత.)

మనవి -" నాటక సమాచారం పంపండి! నాటక గ్రంథ రచనకు సహకరించండి! "
-" నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి! "
-" నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి! "
-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికి సహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోస్టల్ ట్యూషన్
**MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,**
**PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044**
**Res. Ph. (0891) 2516758.Cell No. 934 72 688 60**



**చేత - నటాలి**
**(Experimental Theatre Centre)**

ఎస్. అక్బర్‌అలి
మీడియా ఆర్టిష్టు అండ్ డైరెక్టర్
మార్కాపురం
ప్రకాశం జిల్లా



## నా మాట - నా అభిప్రాయం

శ్రీయుత మిత్రులు కొత్తపల్లి బంగార రాజుగారు వ్రాసిన "వ.ని.త." నాటిక నాకు చాలా బాగుంది. అయితే రాజుగారి రచనలో స్త్రీ పాత్ర లేకపోవచ్చునేమో కాని ఆయన మనస్సులో స్త్రీ, స్త్రీ జీవితం లేకపోలేదు. అందుకే ఆయన మనోభావాల నుండి వెలువడింది "వ.ని.త.". చదువరులు, కళాకారులు ఒక్కక్షణం ఆలోచిస్తే, ఆయన హృదయంలో స్త్రీకి ఎంత గౌరవం, ఎంత ఆరాధనా భావం వుందో సులభంగా అర్థమౌతుంది. సంపంగెపువ్వు ఎక్కడున్నా, దాని పరిమళాల్ని మోసుకొస్తుంటాయి గాలి కెరటాలు. సమాజంపట్ల - ముఖ్యంగా స్త్రీ జీవితం పట్ల వైఖరిని రాజుగారి మనో భావాలను మోసుకొస్తుంటాయి వారి రచనల కెరటాలు.

"వ.ని.త." స్త్రీ పాత్ర లేని నాటిక కావచ్చు, కాని స్త్రీ (నటి) అయితే లేదు కాని పాత్రంటూ ఉంది! కాని ఆ పాత్రను పోషించేది (మగ) నటుడే! స్త్రీ పాత్ర ఉన్నప్పుడు స్త్రీ గురించి లేకుండా ఎలా వుంటుంది? అందుకే మనసు పెట్టి ఈ నాటిక చదివిన వారికి గాని, లేదా ప్రదర్శన చూసే వారికి గాని స్త్రీ తప్పకుండా కనిపిస్తుంది. అదే కదా రాజుగారి రచనలోని ప్రత్యేకత. మయసభలో దుర్యోధనుడికి వున్నది లేనట్లుగా, లేనిది వున్నట్లుగా ఎలా అనిపించిందో ఈ నాటిక ప్రత్యేకత అలాంటిదే! మయసభ విష్ణుమాయ అయితే, స్త్రీ పాత్ర లేని "వ.ని.త." నాటిక రాజుగారి మనోమాయ. నా దృష్టిలో "వ.ని.త." అంటే - ప్రేక్షకుడు / పాఠకుడు వలచిన నితంబిని (స్త్రీ) తలంపే! రచయిత నాటిక పేరు "వ.ని.త." అని నేర్పుతో పెట్టి మనల్ని స్త్రీ గురించి ఆలోచించేటట్లు చేశారు. అందరి మనసు స్త్రీ మీదకు పోయేటట్లు చేశారు. నాటికలో నటి లేదని మనం నిరాశ పడకుండా స్త్రీ పాత్రను సృష్టించి (మగ) నటుడు స్త్రీగా నటించేటట్లు చేశారు. ఇది మాయేకదా!

ఇంకో విషయం కస్తూరి మృగం. దాని నుంచి జనించే సుగంధద్రవ్యము కస్తూరి. అది తనలో వుందన్న విషయం తాను గ్రహించక ఆ సువాసనలు వెదజల్లే వస్తువు కోసం ఎక్కడెక్కడో గడ్డిపొదల్లో వెదుకుతు తిరుగుతుంటుంది. అలాగే కొందరు కళాకారులు కస్తూరిలాంటి రచనలు చేసే రాజుగారు మనలో ఒక భాగం అని తెలియక కస్తూరిలాంటి రచనకోసం ఎక్కడెక్కడో తిరుగుతుంటారు. అలాంటివారికి రాజుగారి రచనలు ముఖ్యంగా రంగస్థల కళాకారులకు కస్తూరి లాంటివి, అంతే కాదు, ఎక్కడో దేవలోకంలో వెలసిన పారిజాతం మకరందాలవంటివి

కూడా. రాజుగారి రచనలు ఎన్నో వెలసినవి. (రాజుగారి చిరునామాకు వ్రాసి, ఆయన రచించిన రంగస్థల గ్రంథాలను కొని తెప్పించుకొని చదవాలని నా మనవి.)

ఒక సినీ కవి అన్నట్లు "శిలలపై శిల్పాలు చెక్కినారు మనవాళ్ళు సృష్టికే అందాలు తెచ్చినారు" అన్నట్లు మన రాజుగారు అక్షరాలను శిల్పాలుగా కాగితాలపై అందమైన రూపాలు ఇచ్చారు. మనసు పెట్టి ఏకాగ్రతతో చదివితే లేదా వారు రచించిన రచనలు రంగస్థలముపై చూస్తే కచ్చితంగా ఎలాంటివారికైనా అక్షరశిల్పాలు / అందమైన దృశ్యాలు కనిపించకపోవు అనటంలో సందేహంలేదు. అందుకే చదవండి, బంగారు రాజుగారి బంగారు రచనలు. ఆ బంగారు రచనల గనిని త్రవ్వేకొద్దీ బంగారం లాంటి అక్షర రవ్వలు కనిపిస్తుంటాయి.

రాజుగారు ఎంతో శ్రమతో ఎంతో ఖర్చు చేసి దేశ విదేశాల నుండి రంగస్థల సాహితీ పుస్తకాలు సేకరించి ఎంతో ప్రయాసతో తన ఆరోగ్యాన్ని కూడా లక్ష్యపెట్టక రాత్రింబవళ్ళు కష్టపడి తాను సేకరించిన వందల వేల పుస్తకాలలో శోధించి రంగస్థల సారాంశాన్ని మన కళాకారులకందిస్తు, అహర్నిసలు శ్రమచేస్తూ వారి ధనాన్ని వారి సమయాన్ని దారపోస్తున్న రాజుగార్కి మనం రుణపడి వుంటామనటంలో సందేహంలేదు. అందుకు గుర్తింపుగా అనేక నాటక సంస్థలు / విద్యా సంస్థలు / సాహితీ సంస్థలు పురస్కారాలతో బిరుదులతో నగదుతో రాజుగార్ని సత్కరిస్తున్నాయి.

ఇంకో చిన్న విషయం ముందుగా తంతి మిత్రులమైన మేము ఒకటి, రెండు సార్లు కలవడం జరిగింది. అంతమాత్రాన నాకు ముందుమాట వ్రాయమని అడగటం నిజంగా నా అదృష్టం. ఏమికాని ఏమీలేని కడుబీదవాడైన కుచేలునికి విశ్వసృష్టికర్త శ్రీమహావిష్ణువు కౌగలించు కోవటమంటే అదృష్టమేకదా! ఏమీలేనినాకు అన్నివున్న రంగస్థలశిల్పి రాజుగారు తాము వ్రాసిన నాటికకు ముందుమాట వ్రాయమనటం నిజంగా నాఅదృష్టంగా భావిస్తున్నాను. భగవంతుడు వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యములతో సదా కాపాడవలెనని కోరుకుంటున్నాను.

ఒక స్త్రీ గురించేకాక నేటిసమాజంలోవున్న రుగ్మతల గురించి అట్టడుగునపడ్డ జీవిత కుటుంబాల గురించి వారు ఎలా బ్రతుకుబండి లాగిస్తున్నారో ఈనాటికలో ఎంతో చక్కగా చూపించ గలిగారంటే నిజంగా వారిరచన వారిప్రతిభకు అద్దంలాంటిదనుటలో సందేహం లేదు.

**ఎస్. అక్బర్అలి**

దీ.10-06-2012



(ఫొటో: రారాజు, అక్బర్ ఆలీ)

## నా లక్ష్యం 'ప్రయోగమే' !

**" వందేమాతరం "   ఎందరో మహానుభావులు !   అందరికీ వందనాలు !!**

35 సం॥ల నుంచి హెమరాయిడ్స్ ఉన్నాయని నేను ది. 11-12-11 న ఆపరేషన్ చేయించుకున్నాను. అందుచేత విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. తర్వాత 20 వ తారీఖు నుంచి 5 జనవరి వరకూ హైదరాబాద్ ఫేమిలీతో టూర్‌లో ఉన్నాను. మా మరదలు, మా చిన్న అబ్బాయి అమెరికా నుంచి వచ్చారు. బంధువులు అందరం కలిశాం. సాధారణంగా సాయంకాలం పూటలు నాటక ప్రదర్శనలకు వెళ్లేవాణ్ణి. కాని విశ్రాంతి తీసుకోవలసి వచ్చినందున నాటకాలకు, నా నాటక మిత్రులను కలవడానికి వెళ్లలేక పోయాను. అప్పుడు ఈ నాటిక "వ.ని.త." ను, మరోనాటిక "చిన్నమ్మాయి పెళ్లితాంబూలం" ను డి.టి.పి. చేశాను. లాప్ టాప్ కంప్యూటర్ మీద సాధన చేయడం కూడా మొదలెట్టాను. ఒకటి 25 సం॥లు మరొకటి 40 సం॥లు క్రితం వ్రాసినవి. అప్పుడు నేను కష్టపడి వ్రాయడం జరిగింది. నా శిష్యుడు, రచయిత, దర్శకుడు, నటుడు, ఎల్. క్రిష్టఫర్, "వ.ని.త." నాటిక ప్రదర్శించాడు. అతనికి అతని నాటక బృందానికి సదా కృతజ్ఞుడను. అతనికి నేను గురువునైతే, నాకు డా॥ గోపాలకృష్ణ అబ్బూరి గురువుగారు. తన స్వంత నాటక ప్రదర్శన రోజున మా ఇద్దరిని అతిథులుగా ఆహ్వానించి సత్కరించడం కూడా నేను మర్చిపోలేను. నేను నాకోసం వ.ని.త. రాసుకున్నాను. కాని ప్రదర్శించలేక పోయాను. అవకాశం రాలేదు. నా శిష్యుడు ప్రదర్శించడంతో నా ఆనందానికి అవధులులేవు. నా రచనకు సార్థకత లభించింది.

ప్రయోగాలు రాసేవాళ్లు తక్కువ, ప్రదర్శించేవాళ్లు తక్కువ. నేను రాసిన నాటికలు నా సన్నిహితులే బహుతక్కువ మంది ప్రదర్శించారు. నా ప్రత్యర్థులు నన్ను విమర్శిస్తూ మీ ప్రయోగాలు ఇతరులు ఎవరు వేశారని? నిలదీసేవారు. అప్పుడు నా సమాధానంగా మరో ప్రశ్న సంధించే వాడిని- "అసలు నా ప్రయోగ నాటికలు వెయ్యగల సత్తా ఎవరికి వుంది?" అని. ప్రత్యర్థుల నోళ్లు మూతపడేవి.

నేను రాసిన నాటికలు ఫైర్ కాపీ నా శ్రీమతి చేసి ఇచ్చేది. ఈ రెండు నాటికలు "వ.ని.త."; 'చిన్నమ్మాయి పెళ్లితాంబూలం" తోపాటు "తీరని బంధం" కూడా నా శ్రీమతి వ్రాసిన ప్రతులే కావడం విశేషం. ఈనాడు ముద్రణకు రావడానికి అదే ప్రధాన కారణం. నా శ్రీమతి శ్రమ వృధా కాలేదు! పాత్రల విడివిడి పోర్షన్స్ కూడా రాసి ఇచ్చేది నా శ్రీమతి. అంతేకాదు, నాటకం రిహార్సల్స్‌కి టీలు పెట్టివ్వడం, మా ఇంటికి వచ్చిన నా నట మిత్రులు ఉన్నత వర్గాలవాళ్లు, బడుగువర్గాల వాళ్లు, క్రిస్టియన్స్, ముస్లింమ్స్ కావచ్చు టిఫిన్లు, టీలు ఇచ్చి ఆదరించేది. నా అభిరుచులకు నాకు అనుగుణంగా నాశ్రీమతి సహాయసహకారాలు పూర్తిగా అందించేది. నా నాటికలు ఎవరో ప్రదర్శిస్తారనే ఆశతో ప్రచురించడం లేదు. ప్రదర్శిస్తే నా కంటే ఆనందించే వాళ్లు మరొకళ్లు ఉండరు! నేను ప్రయోగాలే రాయాలనుకొనే నాటక కర్తని. నేను ఏ ప్రయోగాలు చేశానో తెలుసుకోవాలనుకునే జిజ్ఞాసువుల కోసం ప్రచురిస్తున్నాను. మరో విషయం - నేను శతాధిక రచయిత కావాలని కంకణం కట్టుకోవడం వల్ల కూడా సంఖ్యాపరంగా కూడా ప్రచురించవలసి వస్తోంది. నా రచనలలో ఈ నాటికని సబ్జెక్ట్ బుక్స్‌లో సోదాహరణగా వివరించినప్పుడు కొందరు పాఠకులకు నా నాటికలు చదవాలనే కోరిక ఉండవచ్చును. వారికి అందుబాటులో ఉండివ్వవలసిన బాధ్యత కూడా నా పై ఉంది. అందుకే ప్రచురిస్తున్నాను. కొందరి రచనలు వెలుగు లోకి రావు. అందుకు నేను చింతిస్తుంటాను. దేవుని దయవల్ల, పెద్దల ఆశీర్వచనంవల్ల నా నాటిక ప్రచురించబడుతోంది. నేను ధన్యుడను!

**'నా మాట - నా అభిప్రాయం '** అంటూ ముందు మాటలు రాసిన మిత్రులు ఎస్. అక్బర్‌అలి గార్కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు !

ఈ పుస్తకంలో ప్రస్తావించిన ప్రయోక్తలకు, నాకు సహకరించిన వ్యక్తులకు నా కృతజ్ఞతలు.

**సర్వేజనః సుఖినోభవంతు ! జైహింద్ !!!**   **కొత్తపల్లి బంగారు రాజు**

# వ.ని.త.

(స్త్రీ పాత్ర లేని నాటిక)
(ప్రయోగాత్మక నాటిక)

---



ప్రారంభం లేని,
అంతం లేని,
కథ లేని,
నటీ, నటులు లేని,
ఆహార్యం లేని,
రంగాలంకరణ లేని
ప్రయోగాత్మక నాటిక. సాంఘిక నాటిక.

---

స్త్రీ పాత్ర లేని నాటిక,
ప్రేక్షకులే పాత్రదారులు,
ప్రేక్షకుల కథే, నాటిక కథ,
ప్రేక్షకుల కుర్చీలే సెట్‌లోకి చాలు,
అంతంతో ప్రారంభం ఈ నాటిక,
ప్రారంభంతో అంతం ఈ నాటిక,
ప్రయోగాత్మక నాటిక. సాంఘిక నాటిక.

---

ఏవి పాత్రలో తెలియని,
పాత్రల పేర్లు తెలియని,
ఏది ప్రారంభమో తెలియని,
ఏది అంతమో తెలియని,
ఏది కథో తెలియని,
ప్రయోగాత్మక నాటిక. సాంఘిక నాటిక.

---

---

# వ.ని.త.

## (స్త్రీ పాత్ర లేని నాటిక)
## (ప్రయోగాత్మక నాటిక)

---

ఇందులోని పాత్రలు: రచనా కాలం 1978

| | | |
|---|---|---|
| | 1. నంబరు-1 | : పెళ్ళికాని యువకుడు. ఉద్యోగి, వడ్రంగి |
| | 2. నంబరు-2 | : యువకుడు, ఉద్యోగి, |
| | 3. నంబరు-3 | : పెళ్లి అయిన యువకుడు. |
| మరియు | 4. ప్రయోక్త | : |
| ఇవికాక | 5. అతను | : (వాలంటీర్ = కార్యకర్త) |
| | 6. ఓ వ్యక్తి | |
| కాక | 7. ప్రేక్షకులందరూ పాత్రదారులే ! ప్రేక్షకుడు | |

---

తెర ఇంకా తీయలేదు.

అయినా నాటిక ప్రారంభమైందనుకోవచ్చును.

ఎవరో ఓ వ్యక్తి మైక్ బాగు చేస్తున్నారు. అది తెరముందుగా అమర్చ బడి ఉన్న స్టాండ్ మైక్. బాగు చేసి వెళ్లిపోయాడు ఆ వ్యక్తి.

వాలంటీర్ (కార్యకర్త) చొక్కా జేబుకి బేడ్జి పెట్టి ఉంటుంది. మైక్ పని చేస్తోందో, లేదో పరీక్షించాడు. మైక్ పనిచేస్తోంది. తెరలోపలికి బైటకి హడావిడిగా తిరుగుతాడు. చివరికి మైక్ ముందుకొచ్చి, ప్రేక్షకులనుద్దేశించి మాట్లాడతాడు.

**అతను** : ప్రేక్షకులు మా యందు, మా కార్యక్రమం మీద ఆదరాభిమానాలతో విచ్చేసినందుకు మా హృదయపూర్వక నమస్కారములు.

కాని ఒక చిక్కు వచ్చింది.

ఈ రోజు ప్రదర్శన లేదని చెప్పలేక పోతున్నాము. అలా అని ఉందని కూడా చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం. ఈ రోజు నాటిక ప్రదర్శించ వలసిన వారు ఎవరూ ఇంతవరకూ మాకు కనిపించలేదు. దయచేసి నాటికకు సంబంధించిన వారు ఏ ఒక్కరైనా ఇక్కడ ఉంటే రావాలి. అసలు 'నాటిక' ప్రదర్శిస్తారో, లేదో మకు అర్థం కాని పరిస్థితిలో ఉన్నాము. నాటిక ప్రదర్శించే టైమ్ కూడా అయిపోయింది. అయినా 'నాటిక' ప్రదర్శనకు ఏం అంతరాయం కల్గిందో కూడా మాకు ఇంకా తెలియలేదు.

**ప్రేక్షకుడు**: చంపేశారు. అన్నిపనులు వదులుకు వచ్చాం. చివరికి ఇదా? వాళ్లు కావాలన్న డబ్బు మీరు ఇస్తున్నారా?

**అతను** : భలేవారే మీరు. ఆ కారణాన్ని మా మీదే మీరు రుద్దుతున్నారన్న మాట. మేం వారు కోరిన పైకం ఇస్తానన్నాము. పైగా అడ్వాన్సు కూడా తీసుకెళ్లారు.

(నాటికకు సంబంధించిన ఓ వ్యక్తి - ప్రయోక్త - ఆదరా... బాదరా... కంగారుగా ప్రేక్షకుల్లోంచి వెనుకనుంచి స్టేజీ దగ్గరకు వస్తాడు. అతని చేతిలో బ్రీఫ్‌కేస్ ఉంటుంది. తప్పు చేసిన వ్యక్తిలా కంగారు పడుతున్నాడు. చెమటలు పట్టాయి. స్టేజీ దగ్గరకు సమీపించాడు.)

**అతను** : ఆ .. వచ్చారా.. రండి... రండి మీ కోసమే ఎదురు చూస్తున్నాం.

(ప్రయోక్త స్టేజీ క్రింద భాగంలో నుంచున్నాడు ఏదో చెప్పబోయాడు. ఇంతలో...) అయ్యా! దయచేసి ప్రేక్షకులు అందరూ నిశబ్దంగా కూర్చోవాలి. నాటిక ప్రదర్శించ వలసిన వారు వచ్చేశారు. ఇంకొద్ది క్షణాల్లో నాటిక ప్రారంభమౌతుంది.

**ప్రయోక్త** : లేదు. లేదు.

**అతను** : ఏమిటి ప్రదర్శించటం లేదా?!

**ప్రయోక్త** : లేదు. నటీనటులు ఇంకా రాలేదు.

**అతను** : ఇంకా రాలేదా? పోనీ ఒక అరగంట ఆలస్యమౌతుందా?

**ప్రయోక్త** : ఏమో! చెప్పలేం.. అసలేం జరిగిందంటే....

**అతను** : ఇంతకీ మనం ప్రదర్శించగలమా? లేదా?

**ప్రయోక్త** : కుదురుతుందో? లేదో?

**అతను** : చంపేశారు. ప్రేక్షకులంతా వచ్చేశారు. ప్రదర్శించే టైం అయిపోయింది. ఈ రోజు ప్రదర్శన లేదంటే ప్రేక్షకులు మనల్ని బ్రతకనిస్తారా?

**ప్రయోక్త** : అది కాదండీ...

**అతను** : ఏది కాదండీ... ఆ కారణం ఏదో ఇక్కడకొచ్చి ప్రేక్షకులతో మీరే చెప్పండి.

(ప్రయోక్త స్టేజీ పైకి వస్తాడు. అతను మైకు ముందునుంచి త్రప్పుకున్నాడు. తెర ఇంకా మూయబడే ఉంది.

ప్రయోక్త సంభాషణ ప్రారంభమైన వెంటనే, వాలంటీర్ ప్రేక్షకాకాగారంలోఉన్న విద్యుత్ దీపాలు ఆర్పి- స్టేజీ ప్రాంతంలో దీపాలు మాత్రం కాంతివంతంగా వుంచాలి. ఈ విధంగా చేయడం వల్ల ప్రేక్షకుల దృష్టి వారి సంభాషణ వైపు కేంద్రీకృతమవుతుంది. ఈ సంభాషణలు ఏ మాత్రం నాటకంలో భాగంగా తెలియకూడదు. వాస్తవంగా, స్వభావ సిద్ధంగా అక్కడికక్కడే జరుగుతున్నట్లు అనిపించాలి. ఇందులో ఎవరూ మేకప్ చేసుకోకూడదు. వ్యక్తులు సహజంగానే కనిపించాలి. నాటిక అతి సహజంగా జరుగుతున్న ఈ సంఘటనలోంచి- ఓ సంఘర్షణ లోంచి - 'ప్రదర్శన' కు దారితీస్తుంది.)

**ప్రయోక్త** : ప్రేక్షకులకు నా హృదయపూర్వక నమస్కారములు. మా ప్రదర్శన చూడాలని ఆసక్తితో... కుతూహలంగా... శ్రద్ధగా... విచ్చేసిన ప్రేక్షకులకు నిరాశ ... నిస్పృహ ... కలిగిస్తున్నందుకు చింతిస్తున్నాను.

**ప్రేక్షకుడు**: చింతించు ... చింతించు...

**ప్రయోక్త** : కొన్ని అనివార్య కారణాల వల్ల నాటిక ప్రదర్శించలేకపోతున్నాను.

**ప్రేక్షకుడు**: (ఇకరిద్దరు లేచి, స్టేజి దగ్గరకు వెళ్ళి) ఎందుకు ప్రదర్శించలేకపోతున్నావ్? ప్రదర్శన జరగాలి తప్పదు ... తప్పదు...

**ప్రయోక్త** : దయచేసి అందరూ నిశబ్దంగా ఉండాలి. కారణం తెలియజేసుకుంటాను. మా నటీ నట వర్గం, సాంకేతిక బృందం ఎవరూ ఇంతవరకూ రాలేదు.

**ప్రేక్షకుడు**: (దగ్గరలో ఉన్న వ్యక్తులు) ఎందుకు రాలేదు? నాటిక వెయ్యాలని తెలియదా?

**ప్రయోక్త** : దయచేసి అన్యదా భావించకండి. నాటిక ... ఇక్కడ మీ ముందు... ఈ రోజే ఈ సమయంలోనే ప్రదర్శించాలని వాళ్లకు తెలుసు.

**ప్రేక్షకుడు**: తెలిస్తే మరెందుకు రాలేదు?

**ప్రయోక్త** : వాళ్ల కోసం ఒక వాన్ పంపించాను. ట్రబుల్ వచ్చి ఆగిపోయిందట. ఇంకారాలేదు. వాన్ బాగుపడి వస్తుందనే నా ఆశ. అందుకే ఇంతవరకూ వేచి ఉన్నాను. వస్తుందని నా నమ్మకం. వచ్చిం తర్వాత 5 - 10 నిమిషాల్లో ప్రదర్శన ప్రారంభిస్తాను.

**ప్రేక్షకుడు**: (కొందరు అతని చుట్టూ చేరతారు) నో...నో... అలా వీల్లేదు. ఏదో ఒకటి ప్రదర్శించాలి. ఇంత మంది వచ్చిన తర్వాత లేదంటే ఊరుకోం. ప్రదర్శన జరగాలి.
(మరో వ్యక్తి) ఏదో ఒకటి ప్రదర్శించాలి.

**ప్రయోక్త** : నటీ నటులు లేకుండా, మేకప్ మాన్ లేకుండా, మ్యూజిక్ వాళ్లు లేకుండా, లైట్ బోయ్, కనీసం కర్టెన్ మాన్ లేకుండా ఏవిధంగా ప్రదర్శన చేయాలి?

**ప్రేక్షకుడు**: అనవసరంగా వచ్చాం. ఇరుక్కుపోయాం. రావటం సుద్ధ దండగ... కనీసం ఏదో ఒకటి చూపించాల్సింది.

**ప్రయోక్త** : సరే... అలాగే ప్రదర్శిస్తాను. ఇంత మందిని నిరుత్సాహ పర్చడం నాకూ ఇష్టంలేదు. సరే ... కానివ్వండి. దయచేసి అందరూ నిశ్శబ్దంగా ఉండాలి. నటీనటులు లేరు కాబట్టి ఇప్పటి ప్రదర్శనలో మీరు... నేను పాత్ర దారులు కావలసి వస్తుంది. పాత్రలు మనమే ధరించాలి ... తప్పదు.. మీలో ముగ్గురు రండి... నాకు సహాయం చెయ్యండి. తక్కినవారు కూర్చొని చూడండి. అయినా మీరూ పాత్రదారులే. మీ అవసరం అప్పుడప్పుడూ వస్తూనే ఉంటుంది. దయచేసి ప్రస్తుతానికి ముగ్గురు మాత్రం రండి. (కొందరు నిలబడతారు.) మీ ముగ్గురికీ కాస్త నటనలో అనుభవం ఉండాలి. (ముగ్గుర్ని గుర్తిస్తాడు) మీ ముగ్గురూ రండి. (వస్తుంటారు) బాబూ... ఒక్క విషయం.

మనకి స్టేజి మీద పరికరాలు ఏవీ లేవు. ఎందుకైనా మంచిది, దేనికైనా ఉపయోగ పడతాయి మీరు కూర్చున్న కుర్చీలే దయచేసి తీసుకుని రండి. ఈ లోపులో నేను కర్టెన్ తీస్తాను.

తెర తీసినంత మాత్రాన ప్రదర్శన ప్రారంభమైనట్లు కాదు. గుర్తుంచుకోండి!

ఇంకో విషయం. ఆ ముగ్గురూ వచ్చి ప్రారంభిస్తేనే ఆరంభం అనుకోవడానికి వీల్లేదు. ఎందుచేతనంటే మీ దృష్టిలో నేను కూడా పాత్రదారినే కాబట్టి, నేను వచ్చి చాలా సేపయింది, అలా అయితే నేను స్టేజి ఎక్కినప్పటినుంచే ప్రదర్శన ప్రారంభం అనుకోవచ్చును.

అయినా నేను స్టేజి ఎక్కినప్పుడు ఏదో ప్రదర్శన చేయాలని నాకు లేదు. ప్రదర్శన లేదని చెప్పడానికి వచ్చాను. అదీ ఆరంభం కాదు.

మరోలా ఆలోచిస్తే ఈప్రదర్శనలో మీరు... నేను... అంతా పాత్రదారులని, అనుకోకుండా ప్రదర్శన చేస్తున్నాం, నిజానికి ఈ ప్రదర్శన ప్రారంభం ఎప్పుడో తెలియకుండానే ఆరంభం అయిపోయింది.

సరే ఆరంభం గురించిన ఆలోచన దేనికి? అసలు ప్రదర్శన ఏదోఒకటి కదా మీకు కావలసింది. అలాగే కానిస్తాను.

రండి...రండి... ఆ కుర్చీలు అక్కడ పెట్టండి. ఏమిటి మీమొహాలకి కాస్త పౌడరన్నా లేదు... అసలే మేకప్‌మెన్ లేడని చింతిస్తుంటే నా దురదృష్టం కొద్దీ మీ మొహాలికి పౌడర్ కూడా తక్కువ కావాలా?

**ముగ్గురు** : (నవ్వుతారు-నంబరు-1, నంబరు-2, మరియు నంబరు-3)

**నం-1** : (నవ్వుతూ) మా మొహాలికేంలెండి... అసలు మీ మొహానికీ లేదు.

**ప్రయోక్త** : (నవ్వుతూ) నామొహానికి అదొక్కటే తక్కువైంది? ఏడవలేక నవ్వుతున్నాను. నటులు రాక నేను బాధపడుతుంటే నామొహానికి పౌడర్ ఒకటి తక్కువైందా?! వాళ్లు రాలేదన్న గాబరాతో చెమటలు పట్టి పౌడర్ కాస్తాపోయింది. అయినా అసలు ప్రదర్శనలో నేను పాత్రదారిని కాదు. అది సరే.

ఏదో నాటిక చూట్టానికి వచ్చారుకదా... కాస్త పౌడర్ రాసుకు రాలేదేం?

**నం-2** : నాకు బాగానే ఉందండీ. చూడండీ.

**ప్రయోక్త** : తక్కిన వాళ్ల మీద మెరుగు, ఏదో కాస్త కనిపిస్తోంది. అయినా స్టేజీకి అది చాలదు.

**నం-2** : నేను స్టేజీ ఎక్కుతానని ఏమైనా కలగన్నానా? అందుకే మామూలుగా రాసుకొచ్చాను.

**ప్రయోక్త** : అది సరే. అది నాకు తెలుసు. అయినా తక్కువైందటున్నాను.

**నం-1** : లైట్‌గా రాసాను. చెరిగిపోయింది.

**ప్రయోక్త** : మీరు అసలు రాయలేనట్లుంది? (నంబరు-3 ని)

**నం-3** : రాసుకోక పోతేనేం?

**ప్రయోక్త** : మీ ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను. అయినా మంచి వయసులో ఉన్నారు. కాస్త నీటుగా తయారయి వస్తే ఏ అమ్మాయైనా చూచి ... వరించక ..

**నం-3** : నాకు పెళ్లయిపోయింది.

**ప్రయోక్త** : పెళ్లయిపోతే పౌడర్ అక్కర్లేదా? అసలు వాళ్లకే ముఖ్యంగా అవసరం.

**నం-3** : మీరు అమ్మాయి... వరించడం ... అంటే నాకు పెళ్లి అయిందన్నాను.

**ప్రయోక్త** : పెళ్లి అయితే నేం? ఆడవాళ్లని కనీసం చూడాలని వాళ్ల దృష్టిని ఆకర్షించాలనీ మీ మనసులో కోరికగా లేదూ?!

**నం-3** : (సిగ్గుపడుతూ నవ్వుతాడు)

**ప్రయోక్త** : చూశారా? మీరు సిగ్గు పడ్డం వల్ల మీ మనసులోనిది మాకు తెలిసిపోయింది. ప్రేమకి - పెళ్లి చేసుకోవటానికీ, పెళ్లి చేసుకోపోవడానికి  సంబంధంలేదు. మీరే కాదు.. అందరూ అటువంటి వాళ్లే! పైకి ఒక వ్యక్తిగా లోపల మరో వ్యక్తిగా జీవిస్తున్నారు. అంటే నటుడు వేరు పాత్ర వేరులాగ!

ఈవిధంగా చూస్తే..ప్రతి మనిషీ నటుడే! లోపలివ్యక్తిని కప్పిపుచ్చి  మరో వ్యక్తిగా పైకికనిపిస్తాడు. స్టేజీ మీద నటుడు తనను కనిపించకుండా వేషభాషలవల్ల పాత్రగా కనిపించడంలా... అన్నమాట! అయినా మన సమస్య ఇది కాదు. పౌడర్! పౌడర్ కోసం మాట్లాడుతూ మనిషి మనుగడనే విమర్శించి చూపాం. ఇది కేవలం మిమ్మల్ని అన్నానని భావించకండి. అసలు మానవుని ప్రవృత్తే అంత!

**నం-3** : మీరు మమ్మల్ని స్టేజీ మీదకు పిలిచి కించపర్చడం ఏం బాగాలేదు.

**ప్రయోక్త** : మీరు నిజానికి పౌడర్‌రాసుకున్నా లేకపోయినా మీ వ్యక్తిగత విషయం. అది నాకు అనవసరం. అయినా ఈ ప్రదర్శనలో అప్పుడప్పుడూ మీ వ్యక్తిగత విషయాలు ప్రస్తావనలోకి వచ్చినా దయచేసి మరో విధంగా భావించకండి. అది ఈ ప్రేక్షకులకు కూడా వర్తిస్తుంది.  అది సరే...

మనం వ్యక్తంచేసే భావాలు అందరికీస్పష్టంగా కనిపించటానికి కాస్త మేకప్ అవసరం.

**నం-3** : అయితే ఇప్పుడెలా?

**నం-2** : మా ఇల్లు దగ్గరే, వెళ్లి- అద్దం, పౌడర్, స్నో పట్టుకురానా?

**ప్రయోక్త** : బాబూ ఇప్పుడు మీరు వెళ్లిపోతే మీకోసం ఎదురుచూస్తూ రంగస్థలం మీద బొమ్మలా కూర్చోవలసివస్తుంది. అలా ఆడియన్స్‌లోకి పోయి ఏ లేడీస్ హేండ్‌బాంగ్ అన్నా ఒకటి సంపాదించండి. అందులో పౌడర్, లిప్‌స్టిక్, ఐబ్రో పెన్సిల్ మొ॥వి ఉంటాయి. అవిచాలు మనకి ప్రస్తుతానికి.

**నం-3** : అయితే నేను వెళ్లి ప్రయత్నిస్తాను.

**ప్రయోక్త** : క్షణాల్లో రావాలి.

**నం-1** : మీరు ఇంతకీ ఏంచెయ్యాలని?

**ప్రయోక్త** : అయినా మీరు అంటున్నారేమిటి? ఈ ప్రదర్శనకేవలం నా వల్ల కాదు. మనమంతా కలిసే చేస్తాము.

**నం-1** : అదే ఏమిటని?

**ప్రయోక్త** : తినబోయే దానికి రుచి అడగటం దేనికి?అయినా అదేమిటో కథలా చెబితే అది నాటిక ప్రదర్శన ఎలాఅవుతుంది?అయినా నేను ప్రదర్శించబోయేది ఏమిటో నాకే తెలియదు.

**నం-2** : అయితే మమల్ని ఎందుకు పిలిచినట్లు?

**ప్రయోక్త** : మీరు తొందర పడుతున్నారు. ఈ ప్రదర్శన మీ మీద చాలా ఆధారపడి ఉంది. అందుకే నాకు తెలియదంటున్నాను.

**నం-1** : మీరేంచేస్తారో ఊహించ లేక పోతున్నాం.

**ప్రయోక్త** : మీరు ఎలాచేస్తారాఅని నేనుభయపడుతున్నాను. అవన్నీ అనవసరం. నేను చెప్పింది శ్రద్ధగా విని జాగ్రత్తగా చెయ్యండి. ప్రదర్శన అదే జరుగుతుంది. అదిగో ఆయన వస్తున్నారు. హేండ్ బ్యాగ్ దొరికింది.

**నం-1** : అందులో అన్నీ ఉన్నాయా?



**నం-3** : (వస్తూ) ఉన్నాయి.

**నం-1** : డబ్బులు కూడా ఉన్నాయా?

**ప్రయోక్త** : మీకు డబ్బంటే చాలా ఆశగా ఉంది.

**నం-1** : నాకనేమిటి ? చాలా మందికి...

**నం-2** : డబ్బు కోసం ఏగడ్డైనా తింటారు చాలా మంది.

**ప్రయోక్త** : ఏమిటో ఆ గడ్డితినే పని?

**నం-2** : అడుక్కోవడం... దొంగతనం...లంచగొండితనం...కట్నం...చివరికి డబ్బుకోసం భార్యని పడుపు వృత్తిలోకి దిపేవాళ్లు కూడా ఉన్నారు.

**నం-3** : లంచం అన్నావ్ బాగుంది. కట్నం అంటున్నావ్ ఏమిటి?

**నం-2** : నీకు పెళ్లి అయిందన్నావు కదూ? అందుకేనేమిటి 'కట్నం' అనేసరికి భుజాలు తడుముకొంటున్నావ్? నా దృష్టిలో కట్నం కూడా డబ్బు కోసం అనవసరంగా పిల్ల తండ్రిని బాధించి తీసుకోవటం. అయినా నీ కట్నం ఎంత?

**నం-3** : లక్షరూపాయిలు.

నం-2 : ఏంచేశావ్?

**నం-3** : నా చదువుకు ఖర్చుపెట్టిన అప్పులు తీర్చారు, మా నాన్న.

**నం-2** : నీ చదువుకి మరొకడి శ్రమ బలి! ఇది మరీ గడ్డితినీ పని అంటాను నేను.

**నం-3** : పిచ్చి పిచ్చిగా మాట్లాడకు, మనం స్టేజీ మీద ఉన్నాం, అందుకే ఊరుకున్నాను.

**ప్రయోక్త** : కట్...కట్..కట్,,,ఈ ప్రదర్శనలో వ్యక్తిగత విషయాలు వస్తాయి. సహజం. కాని ఉద్రేకపడి స్టేజీమీదే కొట్టుకునే పరిస్థితి రానీయకండి. నామేకప్ అయ్యింది. మీరు కానియ్యండి.

మిమ్మల్ని సభకు పరిచయం చేయడం మర్చాను. మీపేర్లు నాకు అనవసరం. మీ పేర్లు ఏమైతే మన ప్రేక్షకులకెందుకు?మనం మానవుల సమస్యలనే ఈ ప్రదర్శనలో చూపుతాం కాబట్టి మానవులకు మనంప్రతీకలం! అందుచేత మీ పేర్లు అవసరంలేదు. గుర్తుకోసం మీరు నంబరు-1 ; మీరు నంబరు-2 ; మీరు నంబరు-3.

**నం-3** : నాకో చిన్న సందేహం.

**ప్రయోక్త** : చొప్పదండి ప్రశ్న కాకపోతే పర్వాలేదు.. అడగండి.

**నం-3** : ఇంత క్రితం మీరు చెప్పినట్లు భావాలు అందరికీ స్పష్టంగా కనిపించటానికి కాస్త మేకప్ అవసరం అని. అయితే ఆడవాళ్ళుకూడా అందరికీ కనిసించాలనేనా దట్టంగా కోటా వేస్తారు?

**నం-2** : ఈ సమస్య మనకి అనవసరం. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఆ బ్యాగ్ ఇవ్వటానికి వెళ్తే ఆవిడే చెప్పుచ్చుకుని కొడుతుంది.

**నం-3** : ఆవిడకు చెప్పుల్లేవు... (నవ్వుతూ)

**ప్రయోక్త** : మీరు చెప్పింది అబద్దం. హేండ్ బ్యాగ్ ఉన్న లేడీకి చెప్పులు లేకపోవడం నమ్మదగ్గ విషయం కాదు!

**నం-3** : ఏదో జోక్ చేశాను అంతే... ఉన్నాయి. హైహీల్స్.

**ప్రయోక్త** : అయితే కాస్త జాగ్రత్తగా మాట్లాడండి.

**నం-1** : అయినా ఆడవాళ్లు కొందరు ఇంట్లో కన్పించడం ఘోషగా ఏతలుపు చాటునుంచో మాట్లాడినట్లు మాట్లాడతారు. కాని వీధిలోకి వస్తే అనేక నగలతో, కళ్లకు జిగ్‌జిగేల్ మనే చీరలతో మొఖానికి దట్టంగా కోటాతో వస్తారు. అందరికీ కనిపించే విధంగా తయారయ్యే వాళ్ల ప్రవృత్తి విచిత్రంగా లేదూ?

**ప్రయోక్త** : అలాగనే ఎందుకనుకోవాలి? ఎప్పుడూ అందరికీ కనిపించరు కాబట్టి కనిపించి నప్పుడన్నా కాస్త అందంగా కన్పించాలని కావచ్చును. అయినా మీ మనసు అలా ఆడవాళ్ళ మీదికి పోయిందేమిటి?

మీరు మొహానికి కోటా కొట్టుకొని, రంగు రంగులు చొక్కాలేస్తే లేదు గాని ఆడవాళ్ళు వేసుకుంటే వచ్చిందన్నమాట. అదే మగవాళ్ళలో ఈర్ష్య. మగవాడు ఎంత అడ్వాన్సు అయ్యాడో, అంత అడ్వాన్సు కావటానికి స్త్రీ ప్రయత్నిస్తే మగవాళ్ళలో ఈర్ష్య కొలదీ

ఆడవాళ్ళ ప్రయత్నాని తప్పు అంటున్నరు. వాళ్ళూ మనుషులే వాళ్ళకీ మన మగవాళ్ళ లాంటి కోరికలే ఉన్నాయి.

ఒక్కఉదాహరణ- పిలిస్తే మీరు సరదాగా ఏంజరుగుతుందో తెలుసుకోవాలని ఇక్కడికి రాగలిగారు. అదే ఒకఆడది వస్తే మీరు ఆవిడకు లేనిపోని కథలు కల్పించి, చులకన చేసి, ఓ పురుగును చూచినట్లు చూస్తారు. ఆవిడ ధైర్యానికి మీలో ఈర్ష్య. అందుకే ఆడవాళ్ళు భర్తచాటునో, తండ్రి చాటునో బ్రతక వలసి వస్తోంది.

ఇక ఆడవాళ్ళ మీద విమర్శ ఆపండి. తప్పుడు విమర్శలు చేస్తే ఇక్కడున్న ఆడవాళ్ళందరూ జోళ్ళు విసరవచ్చు. మనం ప్రదర్శించ దలుచుకునే దేదో కాస్త వళ్లు దగ్గర పెట్టుకొని ప్రదర్శించడం మంచిది.

**నం-1** : మీకు పెళ్లి అయిందనుకొంటాను.

**ప్రయోక్త** : ఏం?

**నం-1** : ఏంలేదు... ఆడవాళ్ళకు జడుస్తుంటేను...

**ప్రయోక్త** : మీకు ఇంకా కాలేదా?

**నం-1** : ఇంకాలేదు.

**ప్రయోక్త** : మీరు పొరపాటుగా ఊహించారు.పెళ్ళిఅయిన ప్రతివాళ్ళకు పెళ్లాల గోల ఉంటుందను కొంటున్నారు. అవునా? అయితే మీకు పెళ్లి మీద పెద్ద ఇంట్రెస్ట్ లేదను కుంటా?

**నం-1** : ఉంది. ఆడవాళ్లకు జడిచే వాళ్ళకి పెళ్లి మీద ఇంట్రెస్ట్ లేకపోవచ్చు అని నేను అనుకుంటాను. ఇంకో విషయం. చాలా మంది మొగవాళ్ళు ఊళ్ళో పెత్తనాలు చేస్తూ, ఇంట్లో పెళ్లాల సాధింపులకు లొంగిపోయి దాసోహం అయిపోతారు. నేను అలా ఊరుకోను.

**ప్రయోక్త** : ఏంచేస్తారు?

నం-1 : అవసరం అయితే తన్ని సరైన మార్గంలో పెడతాను. చెప్పింది వినేట్లు చేస్తాను.

**ప్రయోక్త** : అమానుషం కదూ కొట్టటం? మీలో మానవత్వానికి చోటులేదా? మీరు విజ్ఞానంతో సమస్యని పరిష్కరించాలి కాని కేవలం ఆడది-అబలగా భావించి కొట్టటం దారుణం. అయినా ఆడవాళ్ళది మాత్రమే తప్పంటే నేను ఒప్పుకోను. మగవాళ్ళు కూడా కొంత వరకూ బాధ్యులే! తమ జీవితభాగస్వామి అయిన తన సతీమణి సలహాలు తీసుకోకుండా పూర్తిగా వాళ్ళని నెగ్‌లెక్ట్ చేసిన కారణంగా వాళ్ళలో అశాంతి, అసంతృప్తి బయలుదేరి తమ ఆలోచనల ప్రకారంగా భర్తను ప్రవర్తింపచేయడానికి సాధిస్తారు.

ఒకరికొకరు ప్రతివిషయాన్ని సంసారంలోవి, చర్చించుకొని, ఒక మార్గానికి రావాలి. సంసారంలో భార్యకు కూడా ఆవిధంగా ప్రాముఖ్యతను ఇస్తేఇద్దరికీ గొడవలు రావు.

**నం-1** : అయినా కొందరు 'గయ్యాలి గంపలు'...

**ప్రయోక్త** : అలా మొగవాళ్ళ లోని ఉంటారు. ఈ పదానికి అర్థంలేదు. ఇప్పుడు మన సమస్య అది కాదు. మీరు ఏదో నాకు సహాయం చేస్తారని మిమ్మల్ని పిలిస్తే వచ్చింతర్వాత ఇదేమిటి? నన్ను ప్రదర్శనలోకి వెళ్ళనిస్తారా, లేదా?

**నం-1** : క్షమించండి... మీ ప్రదర్శన ప్రారంభించండి. నేనేంచెయ్యాలో చెప్పండి.

**ప్రయోక్త** : అందరూ మేకప్ పూర్తి చేసుకున్నట్లేనా?

**నం-3** : మేం రడీ... ఇక మీరు మొదలు పెట్టండి.

**ప్రయోక్త** : అయినా మీరు మళ్లీ మొదటికొచ్చారు.

**నం-3** : అదేమిటి?

**ప్రయోక్త** : అసలు మన ప్రదర్శనకు మొదలు లేదనికదా నా అభిప్రాయం.

**నం-2** : అది సరే.. పోని చివరన్నా ఉందా? (నవ్వుతూ)

**ప్రయోక్త** : తెలియదు.ఇదీ ప్రారంభం అని ఎలాచెప్ప లేకపోతున్నామో.. అలాగే చివర కూడా ఉండొచ్చు.అయినా మనం ప్రారంభాన్ని చివరికి ఎందుకుతోసెయ్యకూడదు?

**నం-1** : అంటే మీ ఉద్దేశం... ప్రదర్శన లేకుండా పోవాలనా?

**ప్రయోక్త** : ఇది మాత్రం ప్రదర్శనకాదా? మనం తెర ఎప్పుడో తీసాం. అది కాస్త గుర్తుంచుకోండి.

**నం-2** : అంతంకోసమన్నా చివరికి తెర వెయ్యరా?

**ప్రయోక్త** : తెరవెయ్యవచ్చు. అయినా ఆ తెర వెయ్యటం ఆరంభంకోసమైతే?!

**నం-3** : ఈ ప్రదర్శనకు మొదలు... చివరా లేనట్టుంది. **(బ్యాగ్ ఇవ్వటానికి వెళ్తాడు)**

**ప్రయోక్త** : అది ప్రేక్షకులే నిర్ణయిస్తారు.

**నం-2** : మేం మాత్రం ప్రేక్షకులం కామా?!

**ప్రయోక్త** : కావచ్చు. కాని మీరు నటించటానికి వచ్చారు.

**నం-1** : ఏమిటి?

**ప్రయోక్త** : నేను చెప్పేది...

**నం-2** : చెప్పి చేయిస్తానంటూనే గడిపేసి, చివరికి అయ్యిందనేటట్టున్నారు.

**ప్రయోక్త** : **మీకా అనుమానం వచ్చిందా? వస్తుందని నాకు తెలుసు. అయినా మన ప్రదర్శన అందరి ప్రదర్శనలా ఉండదు.**

**నం-1** : అదెలా?

**ప్రయోక్త** :దీనికి ఒక కథ అంటూ ఏమీ లేదు. మనం చెయ్యబోయేది ఏ విధంగా దారి తీస్తుందో మీకు నాకు తెలియదు. ప్రేక్షకులతో సైతం అందరం పాత్రదారులం. ఇంకా సూక్ష్మంగా చూస్తే ఆ ముందు కూర్చున్న వాళ్ళ దృష్టిలో నేను పాత్రదారిని, కాని నాకు మీరే పాత్రదారులు. ఇది నేను చెప్పింది, మీరు చేస్తున్నట్లుంటుంది.

**నం-3** : మా యిష్టం వచ్చినట్లు చేసేస్తే?

**ప్రయోక్త** : అలా కూడా జరగవచ్చు.

**నం-2** : ఇంతకీ అదెలా ఉంటుంది?

(వాలంటీర్ ప్రేక్షకుల్లోంచి, ముందు నుంచే స్టేజీ ఎక్కుతాడు. అతని చేతిలో హేండ్ బ్యాగ్ ఉంది.)

**అతను** : ఆగండి...

**ప్రయోక్త** : ఏమిటి ప్రదర్శించక్కర్లేదా?

**అతను** : ప్రదర్శించాలి... కానీ...

**ప్రయోక్త** : అయితే మరెందుకు ఆపేరు? అరె.. ఆ బ్యాగ్ మీదగ్గరకెలా వచ్చింది?

**అతను** : అది నా భార్యదే!

**ప్రయోక్త** : అలాగా ... చాలా థేంక్సు...

**అతను** : దేనికి?

**నం-1** : అదేమిటి? బ్యాగ్ ఇచ్చినందుకు.

**అతను** : కాదు. 50 రూ॥లు దొరికి నందుకు.

**నం-2** : అంటే?

**అతను** : అంటే ఏమిటండీ... 50 రూ॥లు నోటు కనిపించడంలేదు.

**ప్రయోక్త** : నిజంగానా?

**అతను** : అవునండీ బాబూ! లేకపోతే నాకు మీతో నటించాలని కోరికతో వచ్చాననా, మీఉద్దేశం?

**ప్రయోక్త** : మీరు స్టేజీ ఎక్కినప్పుడు అలానే అనుకున్నాను.

**అతను** : ఏడ్చినట్లే ఉంది.

**నం-2** : అవును, ఏడ్చినట్లే ఉంది, పోయింది 50 రూ॥లు కదా?

**అతను** : ఏమిటండీ... వేళాకోలం... మీకు సహాయం చెయ్యటమే పొరపాటయ్యింది.

**ప్రయోక్త** : కథ అడ్డం తిరిగింది.

**అతను** : అసలు మీకు కథంటూ ఉంటేగా అడ్డంతిరగటానికి! ముందుగా 50రూ॥లు ఎవరు తీశారో చెప్పండి.

**ప్రయోక్త** : బాబూ నంబరు-3 మీరు తీసుకొచ్చినప్పుడు అందులో **50 రూ॥లు ...**

**నం-3** : మీరు కాస్తజాగ్రత్తగా మాట్లాడండి. తీసుకొచ్చి సహాయం చేసింది కాకుండా ఇదొకటా?

**ప్రయోక్త** : అది కాదు నా ఉద్దేశం 50 రూ॥లు చూశావా అని అడగబోయాను. అపార్థం చేసుకున్నావు. నువ్వు చూచినప్పుడు అది లేకపోతే బహుశా వారే అందులో పెట్టి ఉండక పోవచ్చని తెలుతుంది కదా?!

**అతను** : ఇందులో ఉంచినమాట వాస్తవం.

**ప్రయోక్త** : గొప్ప చిక్కేవచ్చింది. బాబూ మీరు ఎవరైనా పరిహాసానికి తీశారా?

**నం-2** : పరిహాసానికి డబ్బుతీస్తారా? ఎవరోకాజేసే ఉంటారు.అది మరొకటి మరొకటి కాదు - డబ్బు! (నంబరు-1 వైపు చూస్తాడు.)

**నం-1** : ఏమిటి నా వంక చూస్తున్నావ్?



**నం-2** : అందులో డబ్బువుందా అని అడిగావు కదా?

**నం-1** : అడిగాను, అడిగినంత మాత్రాన...

**నం-2** : పోనీ అందులో ఉన్నదైనా చూడలేదా?

**నం-1** : చూడలేదు.

**నం-2** : అబద్ధం కావచ్చు!

**నం-1** : నోరు జాగ్రత్త. డబ్బుకోసం దొంగపని చేయవలసిన కర్మలేదు నాకు. నేను సంపాదించేది చాలు నాకు. ఒక వేళ డబ్బు లేని స్థితే కలిగితే, నాశ్రమకి ఫలితం దొరక్కపోతే - దొంగతనం, అడుక్కోవటం వంటి పనులు చేసేకంటే చావన్నా చస్తాను. ఆ విధంగా బ్రతకను. ఆ గడ్డితినే పని నువ్వు చేస్తావేమో!

**నం-2** : ఆ గడ్డితినే పని ఇష్టంలేనట్లు  నే ముందే చెప్పాను.

**నం-1** : నీతులు చెప్పడం వేరు .. ఆచరించడం వేరు.

**నం-2** : మీరు అనవసరంగా భుజాలు తడుముకుంటారెందుకు? తీయకపోతే తీయలేదని చెప్పండి.

**నం-1** : మేం ఎవ్వరం తీయకపోతే మీరు తీసినట్లేనా?

**నం-2** : అదెలా అవుతుంది. నేను లేనోణ్ణే కావచ్చు, నీతి గలోణ్ణే!

**ప్రయోక్త** : ఆగండి. అది ఎవరూ తీయలేదని తేలింది.

**అతను** : అలా అయితే ఎలా అండీ..అది ఎవరు తీశారోతేలాలి. అంతవరకూ ప్రదర్శించడానికి వీలులేదు.

**ప్రయోక్త** : దయచేసి ప్రదర్శనకు అడ్డురాకండి. ప్రేక్షకులు మా ప్రదర్శనకోసం నిరీక్షిస్తున్నారు

**అతను** : నా యాభై విషయం తేలవలసిందే.

**ప్రయోక్త** : ఈ నాటిక్కి నేను కాస్తే అడ్వాన్సు తీసుకున్నాను. నాకు ఈ ప్రదర్శనకు ఖర్చులు ఏమీ అవటంలేదు. కాబట్టి చివరిలో రండి. మీ యాభై నేను ఇచ్చేస్తాను. నాయందు దయచేసి మీరు వెళ్లి ప్రేక్షకుల్లో కూర్చోండి.

**అతను** : అలాగే (వెళ్తాడు.)

**ప్రయోక్త** : ఇంతకీ మనం ఎక్కడున్నాం?

**నం-2** : మనం చేయబోయేది ఎలా ఉంటుందని అడిగాను.

**ప్రయోక్త** : అవును. నేను ఒక సారి ఒక థియేటర్ ఆర్ట్స్ డిపార్టుమెంటుకు వెళ్లి నప్పుడు అక్కడ నట విధ్యార్థులు నేర్చుకొనే పాటం చెప్తాను.

**నం-1** : మీరు మాకు పాఠాలు నేర్పితే అది నాటిక ఎలా అవుతుంది.

**ప్రయోక్త** : ఆపాఠాల నుంచే మనప్రదర్శన జరుగుతుంది. ఇంతకీ ఇదిఎందుకు చెపుతున్ననంటే మీరు ఏవిధంగా నటిస్తారో తెలుసుకోవలసిన అవసరం నాకుంది. నాకు మీ మీద నమ్మకం కలగకుండా నేను ఏమీ చేయలేను.

**నం-2** : ఇంతకీ ఏమిటో అది చెప్పారు కాదు.

**ప్రయోక్త** : ఓ ముగ్గురు విద్యార్థులు మీలాగే స్టేజీ ఎక్కి "వనము" అన్న పదం తీసుకొని, అందులో మొదటి అక్షరం-'వ'- వడ్రంగిగా ఒకరు, రెండవది-న- నర్సుగా ఇంకొకరు, మూడవది- ము- ముష్టివాడుగా వేరే ఒకతను అభినయిస్తారు. ఆ ముగ్గురు అభినయాన్ని చూచిన ప్రేక్షకులు, "వనము" అని వాళ్లు చెప్పగలగాలి. ఈ "వనము" నేను అభినయించి చూపుతాను.

(వడ్రంగిగా, నర్సుగా, ముష్టివాడుగా నటించి చూపుతాడు.)

ఇప్పుడు మీరు మరో పదం తీసుకొని అభినయించండి. ఆ పదాన్ని ఎవరికీ చెప్పకండి. మీరు నటించిన తర్వాత ప్రేక్షకులే ఆ పదాన్ని చెబుతారు.

**నం-1** : ('వడ్రంగి'-కర్రకోయటం, చెక్కలు చెక్కడం, చిత్రీపట్టడం మొ॥ పనులు చేస్తాడు)

**నం-2** : ('నిరుద్యోగి'-ఫైలుతో రూం కి రావడం, బాధగా సర్టిఫికెట్లు చూసుకోవడం, నిరుత్సాహంగా ఫైలువిసరడం, బాధగా ఉత్తరంవ్రాయడం, మందుతీసి త్రాగటం, చనిపోవటం.)

**నం-3** : ('తల్లి'-చంటిపిల్లను ఎత్తుకోవటం, లాలించడం, పాలు ఇవ్వడం, ఉయ్యాలలో వెయ్యడం, ఇంటిపనులు చేయడం.)

**ప్రేక్షకులు**: వనిత (అరుస్తారు)

**ప్రయోక్త** : బాగా చేశారు. వెరీ గుడ్. నంబరు-1 - మీరు ఇలా రండి. మీరు ఏంచేశారు?

**నం-1** : 'వడ్రంగి'

**ప్రయోక్త** : మీరు అలా అభినయించడానికి కారణం చెప్పగలరా?

**నం-1** : మా తండ్రిగారు 'వడ్రంగి'. ఆయన శ్రమతో చేస్తున్న పనిలో బాధలు, కష్టాలు, నష్టాలు అన్నీ నాకు తెలుసు.

**ప్రయోక్త** : మీకు అనుభవం ఉందా?

**నం-1** : ఉంది. కాని నేను చిన్న తనంలో చేసేవాణ్ణి. ఆ బాధలనుంచి విముక్తి చెందాలనే నేను చదువుకున్నాను. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నానను.

**ప్రయోక్త** : మీ జీవితంలో అనుభవించినమోలా బాగా చేశారు. నంబరు-2 మీరు చేసింది?

**నం-2** : 'నిరుద్యోగి'

**ప్రయోక్త** : మీరు కూడా బాగానే చేశారు. నిరుద్యోగి పొందేభావాలను మీరు చక్కగా చూపించారు.

**నం-2** : అవి నేను ఒకనాడు అనుభవించినవే.

**నం-3** : చావటం కూడానా ? (నవ్వుతూ)

**నం-2** : అది ఒక్కటీ తప్పు!

**ప్రయోక్త** : ప్రస్తుతం మీరు ఉద్యోగం చేస్తున్నారు కదా?

**నం-2** : నేను రెండు సంవత్సరాల క్రితం, మూడు సంవతసరాల నిరుద్యోగిని.

**ప్రయోక్త** : ఇప్పుడు మీరు ప్రదర్శించిన బాధలన్నీ మీరు అనుభవించారా?

**నం- 2** : ఇంతకంటే ఎక్కువే. నేను నిరుపేద కుటుంబాలికి చెందిన వాణ్ణి. డబ్బులేని వాణ్ణి కావటం చేత, పలుకుబడి లేని వాణ్ణికావటం చేత, ఉద్యోగం నాకు అందుబాటులో లేదని తెలిసింది. ఉపాది లేదు. రోజులు గడపటం కష్టంగా ఉంది. రోజులు గడవాలంటే ఉద్యోగం రావాలి. ఉద్యోగం రావాలంటే 'ఎర' వేయాలి. 'ఎర' వేసే పరిస్థితుల్లో నేను లేను. నన్ను, పెళ్లికెదిగిన కూతుళ్లను, కుటుంబాన్ని పోషించలేక మా నాన్న బాధపడేవారు.

**ప్రయోక్త** : మీ నాన్న గారు ఏం చేస్తుంటారు?

**నం-** : ఎలిమెంట్రీ స్కూల్ టీచర్. ఆయన జీతం కుటుంబ పోషణకి చాలేది కాదు. అయినా అతి కష్టం మీద నన్ను చదివించారు. అక్కయ్య పెళ్లి కోసం- కట్నాలు కానుకలు కోసం పైసా... పైసా చప్పున ప్రోగుచేసి, కొంత అప్పు చేసి పెళ్లి చేశారు. ఇంకా డబ్బు తెమ్మని ఏవో కారణాలు చూపించి మా అక్కయ్యను ఇంటికి పంపించారు. ఓ ప్రక్క మా నాన్న గార్కి జీతాలు సరిగా వచ్చేవి కావు. నన్ను చదివించారు కాని నా కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేని పరిస్థితి. నేను చదివిన చదువు, దానికైన ఖర్చు వ్యర్థంలా కనిపించింది. నేను తల్లితండ్రులకు భారమయ్యాను. బ్రతకటానికి మార్గం వెతకలేక, జీవితంమీద విసిగి వేసారి పోయాను. 'ఆత్మహత్యే' నా బాధలకు పరిష్కారం అని ఆలోచించాను. నాపుస్తకాలు అమ్మేను. దాంతో మందుకొన్నాను. ఇంటికి వచ్చాను. రూంలోకిపోయి తలుపులు బిగించాను. నా 'సర్టిఫికేట్సు' అన్నీ నన్ను వెక్కిరించాయి. 'లేని తనం' నన్ను భోరున ఏడ్పించింది.

అత్తవారింట్లో నుంచి పుట్టింటికి నెట్టివేయబడ్డ మా అక్కయ్య అవమానాలు భరించలేక వంటి మీద కిరోసిన్ పోసుకొని నిప్పు పెట్టుకో బోయిన సంఘటన మరింత కలవర పరిచింది. అక్కయ్యను అప్పుడు రక్షించాను. బ్రతకటానికి ఎన్నో నీతులు చెప్పాను. నీతుల వల్ల ఆత్మశాంతేగాని బ్రతకలేం అనుకున్నాను. అక్కయ్య ఆ పనికి ఎందుకు పూనుకొందో నాకు స్వయంగా తెలిసి వచ్చింది. అమ్మా, నాన్నలను తలచుకొని ఈ అసమర్దుణ్ని కన్నందుకు భోరునఏడ్చాను. మందు గ్లాసులో కలిపాను. కాని అప్పుడు నా రూంలో ఒక కవరు పడిఉంది. ఎందుకైనా మంచిదని తీసి చూశాను. ఎంప్లాయి మెంట్ ఆఫీసునుంచి వచ్చింది. రెండురోజుల్లో ఇంటర్వ్యూ ఆ విధంగా చావు తప్పింది.

ఉద్యోగం వచ్చింది.

**ప్రయోక్త** : మీరు అలాగే నటించకపోయారా? మందు తీసుకొని చచ్చిపోయినట్లు ప్రదర్శించారే?

**నం-2** : నేను చేసే పనికి ముగింపు చూపించాలని. అయినా ఆ కవరు లేకపోతే నేను ఈ రోజున ఈ విధంగా మీకు సహాయం చేసేవాణ్ణి కాదు. ఈ ప్రదర్శనే వాస్తవంగా అప్పుడు జరిగి ఉండేది.

**ప్రయోక్త** : అనవసరంగా మిమ్మల్ని కదిలించి మీ బాధలన్ని గుర్తుకు తెచ్చాను. క్షమించండి.

**నం-2** : పర్వాలేదు లెండి. ఒక్కసారి నా బాధలు గుర్తుకొచ్చాయి. ఏదో ఆ వేశంతో చెప్పేశాను.

**ప్రయోక్త** : (ప్రేక్షకులతో) మీరు ఇక్కడ ఏదో నాటిక చూడాలని వచ్చారు. కాని నిజ జీవితాల్నే చూశాం. ప్రతి వ్యక్తి వెనుక ఒక కథ ఉంది.

"లోకవృత్తానుకరణం నాట్యం" అని కదా! లోకంలో జరిగినవే నాట్యానికి గాని నాటకానికి గాని ఇతివృత్తం. మీరు లోకానికి ప్రతీకలు. మీలో కొంత మంది వ్యక్తుల జీవిత విశేషాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయి. ఇదీ నాటికే! ఈ నాటిక్కి ఇతివృత్తం ఈ మూగ్గురి జీవితవిశేషాలు. నంబరు-3 మీరు చేసింది?

**నం-3** : "తల్లి"

**ప్రయోక్త** : "తల్లి"అని తెలియజేయటానికి మీరు చేసిన కార్యకలాపాలు బాగానే ఉన్నాయి. అయినా ఈ సమయంలో స్త్రీగా చెయ్యటం కష్టం. స్త్రీపాత్ర వెయ్యాలంటే ప్రాక్టీస్‌బాగా అవసరం. దానికితోడు డ్రస్ కూడా వేసుకొంటేకాని మెప్పించలేం.

**నం-3** : సరిగా రాదని నాకు తెలుసు అయినా మీరు చేసే ప్రయత్నం ఆగిపోకూడదని ధైర్యంగా చేశాను. అంతే.

**ప్రయోక్త** : థేంక్యూ ఫర్ యువర్ కొవాపరేషన్. మా నటీనటులు ఇంకా రాలేనట్టుంది! వాన్ బహుశా చెడిపోయినట్లుంది. కనీసం వాళ్ళు ఏదోవిధంగాఅన్నా ఈ పాటికి రావలసింది. సాధారణంగా రిహార్సల్స్‌కి నటులు ఎగ్గొట్టేస్తారు. కానీ వీళ్ళు ప్రదర్శనకే ఎగ్గొట్టేలా ఉన్నారు. అయినా లేటుగావస్తే దానికి ఓ పెద్దకథ చెప్తారు. వాళ్ళు రాలేదు... మనకి ప్రదర్శించడం తప్పదు.. సరే కానీయండి.

ఈసారి మీరు మాట్లాడుకోవచ్చు. మీ ముగ్గురూ ఒక కుటుంబం. వడ్రంగి - కుటుంబ యజమాని; నిరుద్యోగి- అతని కొడుకు; తల్లి - నిరుద్యోగికి తల్లి.

ఈ కుటుంబానికి సంబంధించిన ఒక సమస్య తీసుకొని మీ సొంత మాటలతో ఒక సన్నివేశం ప్రదర్శించండి.

మీరు ఏ యాసలోనైనా మాట్లాడ వచ్చును. నంబరు-3 , మీరు స్త్రీ పాత్రకి ప్రతీక కాబట్టి ఆడగొంతుకతో మాట్లాడితే మంచిది.

(ప్రయోక్త ప్రేక్షకుల్లోకి పోయి ముందు వరసలో కూర్చుంటాడు.

ఆ ముగ్గురు ఏదో ఆలోచిస్తారు. కుర్చీలు సర్దుతారు.)

**నం-1** : (వడ్రంగి పని చేస్తాడు -మూకాభినయం)

**నం-2** : (నిరుద్యోగి ఉత్తరం చదువుతాడు -మూకాభినయం)

**నం-3** : (తల్లిగా పిల్లలను సముదాయించడం, అంట్లు తోమడం, బట్టలు ఆరవేయడం, మొ॥ కార్యకలాపాలు చేస్తాడు -మూకాభినయం)

**నం-2** : నాన్నా...

**నం-1** : (పని ఆపి) ఏం రా?

**నం-2** : పట్నం నుంచి నా సేహితుడు వాళ్ళ ఇంటికి వెంటనే రమ్మన్నాడు. వాళ్ళకి తెలుసున్న ప్రేవేటు ఫ్యాక్టరీలో ట్రై చేస్తాన్నాడు.

**నం-1** : అలాగే ప్రయత్నించమను. ఏదో ఒకటి నువ్వే చూసుకోవాలి. ఉద్యోగం విషయాలు నాకేం తెలుస్తాయి చెప్పు?

**నం-2** : కాస్త డబ్బుకావాలి పట్నం వెళ్లడానికి ...

**నం-1** : నా దగ్గర నీ తాత ఇచ్చిన మూట ఏముందని? ఈ పరికరాలు.. ఈ కష్టం... రెక్కలు ముక్కలు అయ్యేలా కాయకష్టం చేస్తుంటే సంసారం గడవక పస్తులుంటున్నాం. నీకోసం వేల కొలదీ అప్పు చేసి చదివించాను. ఇక ఒక్క పైసా అప్పు పుట్టదు.

**నం-2** : ఈ సారి ఎంత జీతం ఇచ్చినా ఏదో ఉద్యోగంలో చేరిపోతాను. ఈ ఒక్క సారికీ ...

**నం-1** : ఈ సారి అని ఏమిటి మూడు సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. చివరికి ఉన్న ఈ కొంప కూడా తాకట్టు పెట్టాను. ఇక నా తల మిగిలింది.

**నం-2** : అంతమాటనకు నాన్నా... ఈ సారి నాకు గట్టి నమ్మకం ఉంది.

**నం-1** : నీ నమ్మకం మాటటుంచు, డబ్బు సర్ధగలననే నమ్మకం నాకు లేదు.

**నం-2** : చదివించినన్నాళ్ళూ కష్టనష్టాలు పడ్డారు. ఉద్యోగ ప్రయత్నంలో మీరు వెనక్కిపోతే ఎలా చెప్పండి?

**నం-1** : బుద్ధి గడ్డి తిని చదివించాను. డబ్బు ఖర్చు చెయ్యలేక పలుకు బడి లేక ఇప్పుడని పిస్తోంది. చదువు ఉత్త దండగని నీ చదువు కూడు పెట్టలేదు సరికదా? దానికి చేసిన అప్పు పిల్లల్ని పెట్టేపోంది.

**నం-3** : పిల్లోడు పాలకి అల్లల్లాడి పోతున్నాడు. పావులీటరు పాలకి డబ్బులేదు. వాడు దగ్గొచ్చి బాధపడుతుంటే డాక్టరు దగ్గరికి పోవటానికి దిక్కులేదు.

**నం-2** : అమ్మ... నాకు అవన్నీ తెలుసమ్మా... నా బ్రతుక్కి ఒక ఆధారం దొరికితేగాని ఈ సంసారం బాగుపడదని నాకు తెలుసమ్మా... అందుకే నా ప్రయత్నం. ఈ సారన్నా..

**నం-3** : దూరపుకొండలు నునుపు. అయినా అంతవరకూ బ్రతకటం ఎలా?

**నం-2** : మరికొన్ని కష్టాలు పడక తప్పదు.

**నం-1** : నేను మాత్రం అప్పు చేయలేను.

**నం-3** : వాడికి ఆ మూడు ముళ్ళూ వేయించేస్తే మన మీద ఈ భారం లేకపోయేది. చెప్తే విన్నావు కాదు మావా?

**నం-2** : అది మరీనేరం. మిమ్మల్నే కష్టపెడుతున్నాను. నన్ను పెళ్లిచేసుకున్నందుకు మరో అమ్మాయి కష్టాలు అనుభవించాలి. నాకు ఇష్టం లేదు.

**నం-3** : వాళ్ళ నేదో కొద్దో గొప్పో కట్నం అడుగుదాం. దానితో అప్పు తీరుద్దాం. నీవు ఉద్యోగం కూడా..

**నం-2** : మన కష్టాలు మనకి తప్పవు. మళ్ళా వాళ్లని కష్ట పెట్టడం దేనికి?కట్నం తీసుకొని, అప్పు సర్దేస్తే గ్రుడ్ల కోసం బాతు పొట్ట చీల్చటంలా అవుతుంది. ఆ తర్వాత బ్రతకటం ఎలా? ఈ సంసారానికి మరో అమ్మాయి భారం కాదా?

**నం-3** : ఇలా అన్నీ ఆలోచిస్తే పెళ్లి అవదు.... పనులూ అవ్వం. నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి. (వెళ్లబోయింది.)

**నం-2** : అమ్మా.. (చెయ్యిపట్టుకుంటాడు)

**నం-3** : చెయ్యి చూశావా ఎలాబోసిపోయిందో? చెవులు చూశావా ఎలా బోడిగా ఉన్నాయో? ఈ ఇంట్లో అడుగు పెట్టినప్పటి నుంచి మీ బాగు కోసమేరా అన్నీ వదులుకున్నాను. అమ్మి సంసారానికి పెట్టాను. చీర చూశావా మన కష్టాలకు గుర్తుగా లేదూ? మన బ్రతుకుల్ని ఈ చిరుగులు వెక్కిరించడం లేదూ?

**నం-2** : అమ్మా మన కష్టాలు తీరే రోజు త్వరలో నే ఉందని నా ఆశమ్మా.

**నం-3** : ఆ ఆశతోనే బ్రతుకుతున్నామురా మావ సంపాదన మీద ఆశలేకే నీ మీద అంత డబ్బు ఖర్చుచేశాడు. నీ ద్వారా సంపాదించాలనే మా కోరిక, మరి .. పిల్లోడు ఏడుస్తున్నాడు.. వస్తాను.

**నం-1** : మరి నువ్వే ఏదో ఆలోచించి చెయ్యి. సంసారంలో కష్టాలు తలుసుకుంటే నా గుండె తరుక్కుపోతోందిరా కన్న బిడ్డలకి కనీసం గంజి కూడు కూడా పెట్టలేని వెధవ జన్మ అయిపోయింది. నేను పస్తున్నా పర్వాలేదు. కాని నీ చెల్లెల్లు - తమ్ముళ్లూ చూడు డొక్కలు ఆరిపోయి ఎముకలు కనిపిస్తున్నాయి. వాళ్లు ఆకలి ... ఆకలి... అని అరుస్తుంటే చెవులు మూసుకొని ఎంతకాలం ఆత్మవంచన చేసుకోను. ఆ అరుపులు ఇంకా నాచెవుల్లో అలానే వినిపిస్తున్నాయి. అవి వినకూడదంటే పట్టెడన్నం అన్నా ప్రతిపూటా పెట్టగలిగుండాలి, లేదా పీకన్నాపిసికి ఇక అనకుండాఅన్నా చేయాలి.

**నం-2** : నాన్నా.

**నం-1** : రెండూ చెయ్యలేని అసమర్థున్ని...

**నం-2** : నాన్నా... బాధలు తలుసుకొంటూ బాధపడటం దేనికి?

**నం-1** : రాబోయే కాలం ఎలా ఉండబోతోంది అనే భయం. ప్రస్తుతం ఎలా గడపాలనే బాధ. మన పేదోళ్ళకి మిగిలింది బాధలే. బాధలతోనే బ్రతకాలి. బ్రతుకు మీద భయం కొలదీ బ్రతకాలి.

**నం-2** : నేను ప్రయత్నిస్తాను నాన్నా...

**నం-1** : ఏమిటిరా?

**నం-2** : డబ్బు.

**నం-1** : (వాడిన నవ్వు) ఏ విధంగారా? చెట్లనున్న కాయలు, రోడ్డు మీద రాళ్ళు కాదురా.

**నం-2** : ఏదో విధంగా ప్రయత్నించాలి?

**నం-1** : దొంగతనమా?

**నం-2** : నాన్నా.

**నం-1** : ఏదో విధంగా అంటే సులభమైన మార్గం అదే ఉంది. మనిషికి కష్టపడి సంపాదించే మార్గాలు లేనప్పుడు అదే శరణ్యం.

**నం-2** : ఆ పని నేను చెయ్యలేను.

**నం-1** : ఆ పని చెయ్యమని నేను అనడం లేదు. అవినీతిగా ప్రవర్తిస్తే తప్ప డబ్బు అంత సులభంగా పుట్టదు. అయినా ప్రయత్నించు వెళ్లు.

**నం-2** : (వెళ్తాడు.)

**నం-3** : (ప్రవేశం) ఇదిగో మావా ఇప్పుడే వస్తాను.

**నం-1** : ఎక్కడికి?

**నం-3** : పిల్లాడి పాల కోసం.

**నం-1** : డబ్బులెక్కడివి?

**నం-3** : ఎక్కడివి అయితే ఏం మావా... అవసరానికి దొరికింది. అదే చాలు. (వెళ్లబోయింది)

**నం-1** : ఆగు ... ఎక్కడివే? ఆ డబ్బు అంత చెప్పకూడనిదా? పుల్లయ్య దగ్గరది కదూ?

**నం-3** : అవును ఏం?

**నం-1** : నీ మొగుడు ఇంకా బ్రతికే ఉన్నాడే...

**నం-3** : అబ్బో మొగుడు.

**నం-1** : ఏం కూశావే...వెధవ...(కొడ్తాడు) నిన్నుచంపేస్తాను. ఆడితో ఏంటే నీకు ఇక ఇకలు.. పకపకలు...

**నం-3** : మావా... మావా... నీకేమైనా పిచ్చిఎక్కిందా? పిల్లోడి పాలకోసం 20 రూ॥లు అప్పుచేస్తే నేరమా?

**నం-1** : ఆ పని నేను చేద్దును కదా?

**నం-3** : నువ్వు చేస్తే ఒకటి, నేను చేస్తే మరొకటి కాదు కదా? ఎవరు చేసినా అప్పే.

పిల్లోడి కోసం ఈ మధ్య ఇలాగే చాలా బదుల్లు చేశాను.

**నం-1** : నోరుముయ్యి. ఏ దైనా ఉంటే నాతో చెప్పు. నేను చేస్తాను. అది వాడి మొహాన పారై. ఊళ్ళో ఏదో బాకీ ఉంది. అడిగి వస్తాను. (వెళ్లబోయాడు)

**నం-2** : (వస్తాడు)

**నం-1** : ఏరా దొరికిందా?

**నం-2** : (బాధగా) లేదు.

**నం-1** : జీవితం అంటే అదేరా.. బ్రతకటం ఎంత కష్టమో అర్థమై ఉంటుంది. అసలు ఏం చేశావురా?

**నం-2** : కడుపు కాళ్లు పట్టుకొని ఓ శ్రీమంతుణ్ణి బ్రతిమలాడాను. లాభం లేక పోయింది. ఉద్యోగం వచ్చింతర్వాత తీర్చేస్తానన్నాను. బోరున ఏడ్చాను. కనికరించలేదు. వాడు కరగలేదు. చివరికి నమ్మకం కోసం ఓ వస్తువు ఏదైనా తాకట్టు పెట్టమన్నాడు. అంత విలువైంది లేదన్నాను. కనీసం తాకట్టుకి వస్తువు లేనోడివి అప్పేమిటి అని పొమ్మన్నాడు. (బాధగా)

**నం-1** : నువ్వే స్వయంగా తెలుసుకొన్నావ్ ఇక నేను చెప్పేదేముంది. (వెళ్లాడు)

**నం-2** : (కాస్త దూరంలో వాళ్ళఅమ్మని చూశాడు) ఏమిటమ్మా అలా ఏడుస్తున్నావ్?

**నం-3** : ఏమని చెప్పను. మీ నాన్న సంసారాన్ని ఈదలేక లేని పోని అనుమానాలతో, అపోహలతో, పిల్లోడి పాలకి 20 రూ॥లు బదులు తీసుకున్న చిన్న పనికి ఘోరంగా శిక్షించాడు. ఆడదానిగా పుట్టి నందుకే నాకీ శిక్షా? వెధవ జన్మ అయిపోయింది. బ్రతకడానికి మార్గం చూడలేక ఈ మధ్యన కస్సుబుస్సున మీద పడుతున్నాడు. (బాధగా వెళ్లిపోవును.)

**నం-1** : (చేతిలో స్వీటు పొట్లంతో వస్తాడు.) ఒరేయ్ బాబు అందర్నీ పిలువు. మీకో 'తాయం' తెచ్చాను. సరే జరిగిన దానికి బాధపడకు. ఇక ముందు ముందు బాధలు లేవను కొందాం...

**నం-2** : ఏమిటది?

**నం-1** : ముందు అందర్నీ పిలువు చెప్తాను.

**నం-2** : అమ్మా (లోపలికి వెళ్లి వస్తాడు. పిల్లల్ని తీసుకొచ్చినట్లు మూకాభినయం.)

**నం-3** : ఎందుకు పిలిచావ్?

**నం-1** : నన్ను క్షమించు. నిన్ను అనవసరంగా అపార్థం చేసుకొని, చెయ్యి చేసుకున్నానను.

**నం-3** : ఇంతకీ ఆ పొట్లం ఏమిటి?

**నం-1** : ఇదిగో. నేను ఎన్నాళ్ళ నుంచో తీర్చలేని కోరిక ఈ రోజున తీరుస్తున్నాను.-'స్వీటు'.

**నం-2** : స్వీటా?

**నం-1** : ఏం? మనం పేదోళ్లం తినకూడదా?

**నం-3** : అదెక్కడిది?

**నం-1** : ఒక బాకీ వసూలైంది. ఇది కొన్నాను.

**నం-3** : అనవసరంగా స్వీటు ఎందుకు కొన్నావ్? పిల్లోడి పాలకైనా ఆ డబ్బు ఉపయోగపడేది కదా?

**నం-1** : ఎప్పుడూ నువ్వు పిల్లల బాగు కోసమే ఆలోచిస్తావు. మన గురించి కూడా కాస్త ఆలోచించు. అందరికీ స్వీట్సు జన్మలో కనీసం ఒక్కసారైనా కొనిపెట్టాలను కొన్నాను. నా కోరిక ఈ రోజుకి తీరుతోంది. ఇది పిల్లలందరికీ పెట్టు . ఈ రోజు మన జన్మలో అతి ముఖ్యమైన రోజు.

**నం-3** : నీకు మతిపోయిందా? అనవసరంగా డబ్బు స్వీటుకి పారేశావ్. కాలు నిండుతుందా కడుపు నిండుతుందా?

**నం-1** : కడుపు నింపుకోటానికి కాదే ఇది కొనటం, కోరిక తీర్చుకోటానికి. సరే అయ్యిందేదో అయ్యింది. అందరూ తీసుకోండి.

(పొట్లం విప్పి అందరికీ ఇస్తాడు ... అందరూ తింటున్నట్లు మూకాభినయం.)

చిన్నోడికి కూడా పెట్టు. బాగుంది కదూ? చాల బాగుంది కదూ? తినండి .. కావలసింది తినండి.

(తింటూ అందరూ చచ్చిపోయినట్లు అభినయం.)

మనకి కష్టాలు లేవు కదూ? స్వీటని , తియ్యగా ఉందని, జన్మలో ఎప్పుడూ తినలేదని, ఇష్టంగా తినేశారు. తింటూ ' మా న్నా చాలా మంచివాడ'ని కూడా అనుకొని ఉంటారు కదూ? పెళ్లాన్ని పోషించలేక, కన్న బిడ్డల్ని పెంచలేక, తన బ్రతుకు తాను బ్రతకలేక, ఈ అసమర్థుడు విషం కలిపి తెచ్చిన ఈ స్వీటు మన కుటుంబ కష్టాలకి శాస్వత పరిష్కారం ఇంత కంటే ఏం దొరకలేదు. నేనూ తింటాను. అందరూ కలిసే హాయిగా పోదాం. కష్టాలతో బ్రతికేకన్నా సుఖంగా చావటం మేలు. (తింటూ) ఉ.. కొందరికి చావు తియ్యగా ఉంటుంది కావును (పడిపోతాడు.)

**ప్రయోక్త** : (ప్రేక్షకుల ముందు వరసలోంచి స్టేజీ పైకి వస్తూ-) లేవండి... లేవండి... ఈ సంఘటనే ఎందుకు తీసుకున్నట్లు?

**నం-1** : వడ్రంగి సాధారణంగా పేదవాడు. పెదవాడి కుటుంబంలో జరిగే కష్టాలు... నష్టాలు... బాధలూ... ప్రదర్శించాం.

**ప్రయోక్త** : మరి చివరిలో అలా ఎందుకు చనిపోయినట్లు చూపించారు? ఏ మైనా ఆధారం ఉందా?

**నం-1** : మా పెదనాన్న చాలా కాలం క్రితం ఇలా చేశారు. అప్పట్లో ఆ సంఘటన నా

హృదయాన్ని చాలా కలవర పెట్టింది.

**నం-2** : ఇలా చాలా జరుగుతున్నాయి. తల్లి పిల్లల్ని నూతిలోకి త్రోసి, తనూ నూతిలోకి ఉరకటం, పీకపిసికి చంపటం, కిరోసిన్ మీద పోసుకొని చావటం చాలా జరుగుతున్నాయి.

**ప్రయోక్త** : మీరు చూపిన సమస్యలు ఏమిటో ఒక్కక్కరే చెప్పగలరా?

**నం-1** : కార్మికుడు- పేదవాడు- అతని పేదబ్రతుకు- ఎదుగు బదుగు లేని అతని సంపాదన - అతని కష్టానికి తగ్గ ఫలితం లేకపోవటం- ఆర్థిక పరిస్థితులు.

**నం-2** : యువకుల్ని పట్టి పీడించే నిరుద్యోగ సమస్యని, వరకట్నం మీద విమర్శ కూడా లైట్ గా పాయింట్అవుట్ చేశాం.

**నం-3** : స్త్రీల మీద అనవసరమైన అనుమానాలు- అపోహలు, భర్త చేతిలో భార్య బానిస బ్రతుకు, స్త్రీలు పిల్లల కోసం పడే ఆ వేధన - స్త్రీలో సహనం - చూపించాం.

**ప్రయోక్త** : సమస్యల్ని చూపించినంత మాత్రాన సరిపోదు. అదీకాక మీరు సమస్యలతో గురి అయిన మనిషి చచ్చిపోవటం మంచిదని తేల్చారు.

**నం-1** : అది మా ఉద్ధేశం కాదు.

**ప్రయోక్త** : మీ ఉద్ధేశం కాక పోవచ్చును, మీరు ప్రదర్శించిన దాన్ని బట్టి ప్రేక్షకులు నేర్చుకునేది ఏమిటి? లోకంలో ఉన్న సమస్యలే చూపారు. కేవలం సమస్యల్ని తెలుసుకోవటానికి వాళ్లు ప్రదర్శనకు రావడం శుద్ధ దండగ.

**నం-3** : అయితే మరేంచెయ్యాలి?

**ప్రయోక్త** : ఇదే ప్రశ్న ప్రేక్షకుల్లో కూడా పుట్టాలి. దానికి పరిష్కారం అందరూ ఆలోచించాలి.

**నం-2** : మనం ప్రదర్శించిన సమస్యలు ప్రేక్షకుల్లో ఆలోచనాశక్తిని కలిగించ వచ్చుకదా?

**ప్రయోక్త** : కలిగిస్తే పర్వాలేదు. ప్రేక్షకులు ఈ సమస్యలకి కారణం ఏమిటో గుర్తించి- బ్రతకటానికి ఏ మార్గం మంచిదో ఆలోచిస్తే వాళ్లకి ఈ ప్రదర్శన దండగ కాదు. మనిషి పుట్టింది బ్రతకడానికి, చావడానికి కాదు.

**నం-1** : బ్రతకడానికి వీల్లేకపోతే?

**ప్రయోక్త** : మార్గాన్ని వెదకాలి. **నం-2** : దొరక్కపోతే?

**ప్రయోక్త** : అన్వేషణ మాన కూడదు. అవసరమైతే వ్యవస్థనే మార్చగలగాలి.

(వాలంటీర్ (కార్యకర్త) ప్రేక్షకుల్లోంచి మళ్ళీవస్తాడు.ఈ సారి అతని చేతిలో హేండ్‌బ్యాగ్ లేదు.)

**ప్రయోక్త** : ఏమిటి మళ్లీ వచ్చారు? ప్రదర్శన అయ్యింతర్వాత రమ్మన్నాను కదా?

**అతను** : అయ్యేవరకూ నేను ఉండలేను.

**ప్రయోక్త** : ఏం? అలా అంటున్నారు? **అతను** : వెళ్లిపోతాను.

**ప్రయోక్త** : మళ్ళీ మీరు ప్రదర్శనకు అడ్డు వచ్చారు. మీరూ ఈ ప్రదర్శనలో పాత్రదారిగా

మమ్మల్ని వదలి పెట్టటం లేదు. కాస్సేపు కూర్చోండి.

**అతను** : లేదు, నేను వెళ్లి పోవాలి.

**ప్రయోక్త** : ఏం? ప్రదర్శన బాగా లేదా? **అతను** : ?

**ప్రయోక్త** : పర్వాలేదు. మీ అభిప్రాయం చెప్పండి. ఇందులో మొహమాటం ఏముంది?

**అతను** : నాకు బాగోలేదు. **ప్రయోక్త** : ఏం?

**అతను** : ఒక హీరో లేడు. ఒక హీరోయిన్ లేదు. ఒక విలన్ లేడు.

**ప్రయోక్త** : అవును - ఒక రేప్ సీన్ లేదు. ఒక కౌగిలింత- ముద్దు- ముచ్చటా లేదు. రక్తం లేదు. ప్రేమకలాపాలు లేవు. అవును. ఫార్ములానాటకాలికి అలవాటు పడ్డ మీలాంటి వాళ్లకి ఏం బాగోదు. మీలాంటి ప్రేక్షకులున్నంత కాలం ఈ నాటకరంగం స్థితి ఇప్పుడున్న స్థాయిలోనే ఉంటుంది. ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే సడి ఉన్నట్లు.

**అతను** : ఇదంతా నాకు అనవసరం నా 50 రూ॥లు ఇస్తే నేను పోతాను.

**ప్రయోక్త** : మీ 50 రూ॥లు ఏం కాలేదు. నాదగ్గరే ఉన్నాయి.

**అతను** : ముందే ఈ విషయం ఎందుకు చెప్పలేదు?

**ప్రయోక్త** : ఈ ముగ్గురి వ్యక్తిత్వాలూ తెలుసుకోవాలని...

**అతను** : దాని వల్ల మీరు ఏం సాధించారు?

**ప్రయోక్త** : డబ్బు మీద ఒక వ్యక్తికి ఉన్న అభిప్రాయాన్ని బట్టి వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చును. ముందు వీళ్లు ఎటువంటి వ్యక్తులో తెలుసుకున్నాను. ప్రర్శనలో కూడా వాళ్ళ వ్యక్తిత్వాలే ప్రతిబింబించాయి. **నం-1** : ఏ విధంగా?

**ప్రయోక్త** : మీరు భార్యని తనైనా సరైన మార్గంలో పెడతానన్నారు. సరే ప్రదర్శనలో వడ్రంగిగా నటించి నప్పుడూ మీ వ్యక్తిగత విషయాన్ని విస్మరించ లేదు.

**అతను** : డబ్బు మీద అతని (నం.1) అభిప్రాయం ఏమిటి? అది ప్రదర్శనలో వచ్చిందా?

**ప్రయోక్త** : శ్రమకి తగ్గ ఫలితం దొరక్కపోతే, బ్రతకటం కష్టమయితే దొంగతనం, అడుక్కోవటం వంటి పనులు చేసే కంటే చావన్నా చస్తాను అని నంబరు.1 అన్నారు. అదే పని వడ్రంగిగా వేసినప్పుడు చేశారు. మీలో ధైర్యంలేదు. పరిస్థితులకు మీరు బానిస. బ్రతకటానికి అనుగుణంగా అవసరమైతే ఈ వ్యవస్థనే మార్చాలనీ, ఎదుర్కోవలనీ మీకు ఏ కోశానా లేదు.

**నం-2** : నా గురించి మీ ఉద్దేశం?

**ప్రయోక్త** : మీకు కట్నం అంటే ఇష్టం లేదు. నంబరు.3 కి కట్నం అంటే ఇష్టం. ఈ అభిప్రాయాలే ప్రదర్శనలో కూడా వచ్చాయి కదా?ఇటు వంటి సమస్యలకి ఆ వ్యక్తులే కారణం. వ్యక్తులు బాగా ఎదగాలి, విశాల దృక్పథంతో ఆలోచించాలి. బాగా ఆలోచిస్తే చాలా సమస్యలికి ఈ వ్యవస్థే కారణం అని తేలుతుంది.

(ప్రేక్షకుల్లోంచి ఓ వ్యక్తి స్టేజీ ఎక్కుతాడు.)

**ప్రయోక్త** : ఏమిటి స్టేజీ ఎక్కేశారు? ఇది ప్రదర్శనండీ... బాబూ...

**వ్యక్తి** : మీ నటీ, నటులు అందరూ వచ్చేశారు. **ప్రయోక్త** : వచ్చేశారా?

**వ్యక్తి** : ఆ విషయం చెప్పడానికే ఇక్కడికి వచ్చాను. అందరూ అలా గ్రీన్ రూంలోకి మేకప్ వేసుకోవడానికి వెళ్ళారు.

**ప్రయోక్త** : అలాగా బాబూ... ఇప్పటి వరకూ మీరు చేసిన సహాయానికి చాలా థేంక్స్. మీరు వెళ్లి ప్రేక్షకుల్లో కూర్చోండి.

**నం-2** : (కుర్చీలు తీస్తూ) మన ప్రదర్శన అయిపోయినట్లేనా?

**ప్రయోక్త** :మళ్లీ మీరు మొదటికి వచ్చారు. అయిపోయిందా అని అడుగుతారేమిటి? ఈ ప్రదర్శనకు 'చివర' లేదన్నను కదా? **నం-3** : ఏవిధంగా?

**ప్రయోక్త** : మీరు ఒక్కక్కరే మూకాభినయం చేసినట్లు అయిపోయినట్లా? లేక ఒక కుటుంబంగా వేసిన తర్వాత అయిపోయినట్లా? అది అయ్యిం తర్వాత దాని గురించే మనం ప్రస్తావిస్తున్నాం. ఈయన వచ్చారు. ప్రదర్శన ఆపలేదు. అంతకు ముందు జరిగిన దాని గురించి ప్రస్తావిస్తున్నాం. ఇంతలో ఈయన ఎవరో వచ్చి నటీ,నటులు వచ్చి, మేకప్ వేసుకుంటున్నారని చెప్పారు. మా నటీ, నటులతోనే నాటిక ప్రదర్శించాలని అనుకుంటున్నాను. ఈయన వచ్చి చెప్పకపోతే ఇంకా మనం ప్రదర్శించే వాళ్లమే. ఇది చివర ఎలా అవుతుంది?

అయినా లోకంలో సమస్యల్ని తీసుకొని ప్రదర్శిస్తున్నాం. లోకానికి గుర్తుగా ప్రేక్షకులు - ప్రేక్షకుల్లోంచి వచ్చి మీరు మీ వ్యక్తిగత విషయాలతో జోడించి సమస్యలని చూపించారు. అసలు లోకానికి- దాని సమస్యలకి- ఆది - అంతం ఎక్కడుంది. మన ప్రదర్శనకూ అంతే... లోకానికి ప్రతిబింబమే మన ప్రదర్శన. ఇక మీరు వెళ్ళి ప్రేక్షకుల్లో కూర్చోండి మా నటీ, నటులు సాంకేతిక బృందం వచ్చేశారు. (అతనిని ఉద్దేశించి) హలో సార్... మీరు ఇక వెళ్ళిపోవక్కరలేదు ప్రేక్షకుల్లో కూర్చోండి. మీకు కావలసిన నాటకాన్నే ప్రదర్శిస్తాను. ఒక హీరో, ఒక హీరోయిన్, ఒక విలన్, ఒక రేప్ సీన్ ఇలా మీకు కావలసిన వాటితోనే ప్రదర్శిస్తాను.

ఇదిగో మీ 50 రూ॥లు. థాంక్స్.

నేను ఇక తెర వేస్తాను. మా నటీ, నటులతో ఫార్ములా నాటికని ప్రారంభిస్తాను.

(కుర్చీలతో నటులు ప్రేక్షకుల్లోకి వెళ్లి పోయారు.) (తెర వేస్తాడు.)

**(తెర)**

----- శుభం ----